

ఎవరైతే వేదాల ద్వారా ధర్మాన్ని, జ్ఞానాన్ని తెలుసుకుంటారో, వారు ఉన్నతమైన, స్థిరమైన స్థానాన్ని పొందుతారు. ఎప్పుడు సందిగ్ధతకు లోనవ్వరు.

గౌతమబుద్ధుడు (సుత్త నిపార - 292)


Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

సంపుటి: 01 | అన్నమయ్య జిల్లా | సంచిక : 284 | గురువారం 30 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## పశ్చిమబెంగాల్‌లో
# పోటెత్తిన ఓటర్లు

- రెండో విడతలో 91 శాతానికిపైగా పోలింగ్
- పలుచోట్ల చెదురుమదురు ఘటనలు
- మొరాయించిన ఈవీఎంలు
- మే 4న తుది ఫలితాలు

కోల్‌కతా - సూర్య వాస్తవం




పశ్చిమ బెంగాల్‌లో ఓటేసేందుకు ఓటర్లు పోటెత్తారు. దీంతో రెండో విడతలో 91 శాతానికిపైగా పోలింగ్ నమోదైంది. కొన్ని చోట్ల చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం గా ముగిసింది. మరికొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించాయి. పశ్చిమబెంగాల్‌లో 294 స్థానాలు ఉండగా మొదటి విడతలో 152 నియోజకవర్గాలకు ఏప్రిల్ 23న పోలింగ్ జరిగింది. ఇందులో 93 శాతం ఓటింగ్ నమోదైంది. బుధవారం రెండోవిడతలో 142 స్థానాలకు పోలింగ్ జరిగింది. ఈ విడతలో 1,448మంది అభ్యర్థులు బరిలో నిల్చోగా 3.21 కోట్ల మంది ఓటర్లు వారి భవితవ్యాన్ని నిక్షిప్తం చేశారు. ఇందుకోసం 41వేలకుపైగా పోలింగ్ కేంద్రాలను ఈసీ ఏర్పాటు చేసింది.

**బారులు తీరిన ఓటర్లు**

పోలింగ్ నేపథ్యంలో ఓటర్లు ఉదయం - మిగతా 2లో..



## యుపిలో గంగా
# ఎక్స్‌ప్రెస్‌వే ప్రారంభం

- రూ. 36,230 కోట్లతో గంగా ఎక్స్‌ప్రెస్‌వే.. జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ

హర్దోయ్ - సూర్య వాస్తవం:

పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ బిజెపియే విజయం సాధిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని హర్దోరు జిల్లాలో రూ.36,230 కోట్లతో నిర్మించిన గంగా ఎక్స్‌ప్రెస్‌వేని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి - మిగతా 2లో..



## బీజేపీ రిగ్గింగ్‌కు
# పాల్పడుతోంది

- ఈసీ అధికారులు ఉగ్రవాదుల్లా ప్రవర్తిస్తున్నారు: మమతా బెనర్జీ
- భవానీపూర్ నియోజకవర్గంలో తారసపడిన మమతా బెనర్జీ, సువేందు అధికారి
- కేంద్ర బలగాలు కార్యకర్తల ఇళ్లలోకి జొరబడి ఓటర్లను భయపెడుతున్నాయి
- బీజేపీ, ఈసీ ప్రజాస్వామ్య పండుగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారని విమర్శ

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్న రెండో దశ పోలింగ్‌లో రిగ్గింగ్ జరుగుతోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. తాను బరిలో నిలిచిన భవానీపూర్ నియోజకవర్గానికి మమతా బెనర్జీ వెళ్లారు. అదే సమయంలో ఆమెపై పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి కూడా అక్కడకు వచ్చారు. మమతా బెనర్జీని చూసిన సువేందు "ఆమెను చూడండి. ఈరోజు ఆమెకు ఎవరూ ఓటు వేయడం లేదు" అని వ్యాఖ్యానించారు. దీనితో బీజేపీ, ఎన్నికల సంఘంపై మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం - మిగతా 2లో.. కేంద్ర

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# సమర్థ భూపరిపాలనే లక్ష్యం

- దేశవ్యాప్తంగా తెలంగాణ రెవెన్యూ జేఏసీ అధ్యయనం
- బెంగళూరులో రెవెన్యూ క్లబ్, రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభోత్సవం
- ముఖ్యఅతిథిగా కర్నాటక సీఎం సిద్ధరామయ్య

హైదరాబాద్ - సూర్య వాస్తవం

సమర్థ భూ పరిపాలన లక్ష్యంగా తెలంగాణ రెవెన్యూ జేఏసీ దేశవ్యాప్తంగా అధ్యయనానికి శ్రీకారం చుట్టింది. ప్రధానంగా కర్ణాటక అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (కేఏఎస్), రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెంగళూరులో రెవెన్యూ క్లబ్, రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో



టీజీఈజేఏసీ చైర్మన్ వి లచ్చిరెడ్డి, కో చైర్మన్ కె రామకృష్ణ, టీజీటీఏ తెలంగాణ ప్రధాన కార్యదర్శి రమేష్ పాక తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సేవల్లో అధికారులు సమగ్రత, సమర్థత కలిగి ఉండటానికి రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సెంటర్ - మిగతా 2లో..



## డిసెంబరు నాటికి
# అన్ని సేవలూ ఆన్‌లైన్‌లోనే

- డ్రోన్ సిటీ మొదటి దశ జులైకు పూర్తి
- సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి - సూర్య వాస్తవం

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ సేవలను డిసెంబరు నాటికి పూర్తిగా ఆన్‌లైన్‌లో ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఆర్‌టిజిఎస్‌లో ఉన్నతాధికారులతో బుధవారం నిర్వహించిన సమీక్షలో ఆయన ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 1,035 సేవలు అందిస్తున్నామని, ఇప్పటి వరకు - మిగతా 2లో..

## 150 మీటర్ల ఎత్తులో
# తుమ్మిడి హట్టి

- మహారాష్ట్రను ఒప్పించే బాధ్యత కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిదే
- సమన్వయం బాధ్యత ఉత్తమ్‌కు అప్పగింత
- ఆదిలాబాద్‌తో పాటు రాష్ట్రంలోని మెట్ట ప్రాంతాలకు
- సాగు, తాగు నీరు : ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ - సూర్య వాస్తవం



తుమ్మిడిహట్టి వద్ద 150 మీటర్ల ఎత్తులో బ్యారేజ్ నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన కార్యాచరణ వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎంసీహెచ్ఆర్డీలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి నీటి పారుదల శాఖపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గతంలో జరిగిన చర్చల ప్రకారం 148 మీటర్ల ఎత్తు నిర్మించేందుకు



## అమరావతిలో ఫైనాన్స్ సిటీ

- సీడ్ బిజినెస్ డిస్ట్రిక్ట్ స్థానంలో నిర్మాణం
- ఆదాయార్జనే లక్ష్యం త్వరలో అధికారిక ప్రకటన

## రానున్న 2 రోజులు విభిన్న వాతావరణం - విపత్తుల నిర్వహణ సంస్థ

2లో




## టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా
# లోకేష్ బాధ్యతల స్వీకరణ

- నూతన కమిటీతో ప్రమాణస్వీకారం చేయించిన చంద్రబాబు
- స్థానిక సంస్థల ఎన్నికలు వన్‌సైడ్‌గా ఉంటాయన్న ముఖ్యమంత్రి
- ఓటు బ్యాంక్ నిత్యం పెరుగుతూనే ఉండాలని దిశానిర్దేశం

అమరావతి - సూర్య వాస్తవం

టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించారు. టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం బుధవారం జరిగింది. ఇటీవల ప్రకటించిన టిడిపి కొత్త కమిటీలతో ఆ పార్టీ అధినేత చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారంతో కొత్త కమిటీ బాధ్యతలు - మిగతా 2లో..

## యుపిలో గంగా
# ఎక్స్‌ప్రెస్‌వే ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

యోగి ఆదిత్యనాథ్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ బెంగాల్ రెండో దశ పోలింగ్‌లోనూ తొలి దశలో మాదిరిగానే ఓటర్లు పోటెత్తారని, ఇది ప్రజాస్వామ్య పండుగకు చిరస్మరణీయ రోజు అని ఆయన అన్నారు. 'ఇటీవలే బీహార్‌లో బిజెపి నేతృత్వ ఎన్‌డిఎ విజయం సాధించింది. నిన్న గుజరాత్ మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించాం. ఇక అసెంబ్లీ ఎన్నికల్లోనూ బిజెపి హ్యాట్రిక్ విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉంది' అని ఆయన అన్నారు. దేశాభివృద్ధికి మే 4న వెలువడే తీర్పు ఎంతో శక్తిని ఇస్తుందని ఆయన అన్నారు.

**594 కిమీ పొడవు..**

గంగా ఎక్స్‌ప్రెస్‌వే 594 కిలోమీటర్ల పొడవు గల, ఆరు లేన్‌లు (ఎనిమిది లేన్‌ల వరకు విస్తరించగల) ఒక గ్రీన్‌ఫీల్డ్ హై-స్పీడ్ కారిడార్. ఈ ఎక్స్‌ప్రెస్‌వే 12 జిల్లాల గుండా పోతుంది. ప్రస్తుతం మీరుట్- ప్రయాగ్‌రాజ్‌ల మధ్య 10 నుంచి 12 గంటల ప్రయాణం ఉంటుంది. ఈ గంగా ఎక్స్‌ప్రెస్‌వేతో కేవలం ఆరుగంటలే పడుతుందని ప్రధాన మంత్రి కార్యాలయం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ముఖ్యంగా ఇది రైతులకు బాగా ఉపయోగకరంగా ఉండనుంది. రైతులు తాము పండించిన పంటను నేరుగా పట్టణాలకు, మార్కెట్లకు ఎగుమతి చేసుకునేలా ఈ ఎక్స్‌ప్రెస్‌వే ఉంది. దీంతో రైతుల పంటలకు సరైన ధరతో పాటు వారి ఆదాయాలు కూడా మెరుగుపడుతాయని, టూరిజం కూడా డెవలప్ అవుతుందని పీఎంఓ కార్యాలయం పేర్కొంది.

# సమర్థ భూపరిపాలనే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

ఏ విధంగా ఉపయోగ పడుతుందనే అంశంపై వారు అధ్యయనం చేశారు. ఈ అధ్యయనం ద్వారా అధికారులు ప్రభుత్వ సేవల్లో కలిగి ఉండాల్సిన వృత్తి నైపుణ్యం, విధుల్లో బాధ్యత, ఆధునిక పరిపాలనా దృక్పథానికి ఒక కొత్త దిశను గుర్తించారు. రెవెన్యూ క్లబ్ లక్ష్యం అధికారుల సామర్థ్యాలను పెంపొందించడం, సేవల నాణ్యతను మెరుగుపరచడం, పరిపాలనలో సమర్థతను పెంచడం తదితర ప్రధాన అంశాలను కలిగి ఉంది. రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా నిరంతర అభ్యాసం, పరిశోధనాత్మక ఆలోచన, ప్రాక్టికల్ అడ్మినిస్ట్రేషన్ నైపుణ్యాల అభివృద్ధి సాధ్యమవుతుందని గుర్తించారు.

**కర్నాటక ప్రభుత్వం ఏటా రూ.3 కోట్ల ఆర్థిక సహకారం**

రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సెంటర్‌కు కర్ణాటక ప్రభుత్వం ప్రతి ఏటా రూ.మూడు కోట్ల ఆర్థిక ప్రోత్సాహం అందించనుంది. ప్రభుత్వానికి ఈ కార్యక్రమంపై ఉన్న ప్రత్యేక బాధ్యతలను గుర్తు చేస్తున్నట్టు తమ అధ్యయనంలో గుర్తించామని టీజీఈజేఏసీ చైర్మెన్ లచ్చిరెడ్డి తెలిపారు. ఉద్యోగ సంఘాలు పరిపాలనా వ్యవస్థలో ముఖ్యమైన భాగస్వాములని పేర్కొన్నారు. అధికారుల మధ్య సమన్వయం పెంచడమే కాకుండా, విధానాల అమలులో ఉన్న లోపాలను గుర్తించి, వాటి పరిష్కారానికి మార్గదర్శకంగా ఉండేలా రూపొందించారని తెలిపారు. ఇలాంటి రెవెన్యూ క్లబ్‌లు ఒకవైపు ఉద్యోగుల హక్కులను కాపాడుతూనే, మరోవైపు ప్రభుత్వ లక్ష్యాల సాధనలో భాగస్వాములవుతున్నాయని వివరించారు. అధికారుల నైపుణ్యాభివృద్ధిని సంస్థాగతంగా అభివృద్ధి చేయడం వంటి అంశాలు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ విధమైన అధ్యయన పర్యటనల ద్వారా మంచి పద్ధతులను గుర్తించి, వాటిని తెలంగాణ అవసరాలకు అనుగుణంగా స్వీకరించడం అత్యంత ప్రాముఖ్యమైనదని తెలిపారు. ప్రజా సంక్షేమంలో ఉద్యోగ సంఘాల పాత్ర కీలకం కావాలని ఆకాంక్షించారు. పాలనలో పారదర్శకత, వేగం, ప్రజలతో అనుబంధం పెరగాలంటే అధికారుల నైపుణ్యం, విజన్, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెరగాల్సిన అవసరం ఉందని సూచించారు. కర్ణాటకలోని రెవెన్యూ క్లబ్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సెంటర్ దేశానికి ఒక ఆదర్శ నమూనాగా నిలుస్తుందని తెలిపారు. ఈ అనుభవాన్ని పాఠంగా తీసుకుని, తెలంగాణలో కూడా ఇలాంటి కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా పరిపాలనను మరింత సమర్థవంతంగా, ప్రజలకందుబాటులో ఉండేలా చేయొచ్చని పేర్కొన్నారు.

## 150 మీటర్ల ఎత్తులో
# తుమ్మిడి హట్టి

(మొదటిపేజీ తరువాయి)

మహారాష్ట్ర అంగీకరించిందనీ, 152 మీటర్ల ఎత్తు నిర్మిస్తే మహారాష్ట్ర పరిధిలో ముంపు ప్రభావం ఉంటుందనీ, మధ్యేమార్గంగా 150 మీటర్ల ఎత్తు నిర్మిస్తే తక్కువ ఖర్చుతో నీటిని తీసుకునే వీలుందని ఈ సందర్భంగా ఇంజినీరింగ్ నిపుణులు సీఎంకు తెలిపారు. బ్యారేజ్ నిర్మాణంతో ఆదిలాబాద్‌తో పాటు తెలంగాణలోని మెట్ట ప్రాంతాల రైతులకు సాగు, తాగు నీరందుతుందన్నారు. అలాగే తక్కువ ఖర్చుతో గ్రావిటీపై శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్‌కు నీటిని తరలించే వీలుంటుందని సీఎం చెప్పారు. ప్రాజెక్ట్ ప్రాధాన్యత దృష్ట్యా మహారాష్ట్రతో వెంటనే సంప్రదింపులు జరపాలని ఆదేశించారు.

150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రలో పెద్దగా ముంపు ప్రభావం ఉండదనీ, ఎక్కడైనా ముంపు వాటిల్లితే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం అన్నారు. మహారాష్ట్రలో బీజేపీ అధికారంలో ఉన్నందున ఆ ప్రభుత్వాన్ని ఒప్పించి తెలంగాణ ప్రయోజనాలను కాపాడాలని కోరుతూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వెంటనే లేఖ రాయాలని సూచించారు. గురువారం కేంద్ర మంత్రి సమయం తీసుకుని నేరుగా కలిసి చర్చించే బాధ్యతను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి అప్పగించారు, తుమ్మిడిహెట్టి బ్యారేజ్ అవసరం దృష్ట్యా మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కిషన్‌రెడ్డికి తెలంగాణ రైతుల పక్షాన విజ్ఞప్తి చేయాలన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ చర్యల్లో భాగంగా చేపడుతున్న జియో టెస్టింగ్ పనులను వర్షాకాలంలోపు వేగంగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా అధికారులను సీఎం ఆదేశించారు.

**నిర్మాణంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

తుమ్మిడిహట్టి బ్యారేజ్ ఎంత ఎత్తున నిర్మించాలి.. ఎంత ఎత్తు నిర్మిస్తే ఎంత నీటిని వినియోగించుకునే వీలుంటుందని ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎంకు వివరించారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ మీద ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం దాదాపు రూ.11 వేల కోట్లు ఖర్చు చేసిందనీ, కొన్ని చోట్ల కాల్వల నిర్మాణం కూడా జరిగిందని అన్నారు. 71.5 కిలోమీటర్ల కెనాల్ పనులు జరిగాయని అధికారులు తెలిపారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే కనీసం 100 టీఎంసీల నీటిని వినియోగించుకునే వీలుంటుందనీ, తెలంగాణ ప్రయోజనాలు నెరవేరుతాయని తెలిపారు. ఇప్పటికే చేపట్టిన నిర్మాణాలన్నింటినీ సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, సీఎంఓ కార్యదర్శి మాణిక్‌రాజ్, ఈఎన్సీ శ్రీధర్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పశ్చిమబెంగాల్‌లో
# పోటెత్తిన ఓటర్లు

(మొదటిపేజీ తరువాయి)

నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. భవానీపుర్ నియోజకవర్గంలో సీఎం మమతా బెనర్జీ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. టీఎంసీ ఎంపీలు మహువా మెయిత్రా, అభిషేక్ బెనర్జీ, బీజేపీ నేత, నటుడు మిథున్ చక్రవర్తి, మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ సహా పలువురు ప్రముఖులు ఓటేశారు. రెండోవిడతలో పోటీ పడుతున్న కీలక అభ్యర్థుల్లో సీఎం మమతాబెనర్జీ, ప్రతిపక్ష నేత సువేందు అధికారి ఉన్నారు. భవానీపూర్ నియోజకవర్గంలో మమతపై సువేందు అధికారిని బీజేపీ పోటీకి నిలిపింది. భాత్ పాడా, రాణాఘాట్, కోల్‌కతా ఉత్తర్, కోల్‌కతా దక్షిణ్, రాశ్ బెహారీ, జాధవ్ పుర్, బాలీగంజ్‌లు రెండో దశలో కీలకంగా ఉన్నాయి.

**పలుచోట్ల చెదురుమదురు ఘటనలు..ఆస్తులు ధ్వంసం**

పోలింగ్ సందర్భంగా పలు చోట్ల చెదురుమదు రు ఘటనలు చోటుచేసుకున్నాయి. హింస, ఆస్తుల ధ్వంసం వంటివి జరిగాయి. చాప్ర, శాంతిపూర్, నిమ్తలా, భాంగర్ తదితర ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు జరిగినట్టు పోలీసులు ధ్రువీకరించారు. చాప్రాలో బూత్ నంబర్ 53లో బీజేపీ ఏజెంట్ మోషారెఫ్ మీర్‌పై దాడి జరిగింది. అతడిని సమీప ఆస్పత్రికి తరలించారు. అధికార టీఎంసీకి చెందిన దుండగులు తమ పోలింగ్ ఏజెంట్‌పై దాడి చేసినట్టు బీజేపీ నేతలు ఆరోపించారు. మరోపక్క ఈ ఆరోపణలను టీఎంసీ ఖండించింది.

**మొరాయించిన ఈవీఎంలు..**

హౌవ్‌డా జిల్లా బల్లి ప్రాంతంలోని ఓ పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించింది. దీంతో అక్కడున్న వారి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి అది కాస్తా ఘర్షణకు దారితీసింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కేంద్ర రిజర్వ్ పోలీసు బలగాలు రంగంలోకి దిగాయి. ఘర్షణను అదుపు చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నాయి. ఓటింగ్ సందర్భంగా హుగ్లీ జిల్లాలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత నెలకొంది. నకిలీ పోలింగ్ ఏజెంట్లను నియమించారన్న ఆరోపణలతో టీఎంసీ, ఐఎస్‌ఎఫ్ మద్దతు దారుల మధ్య తీవ్ర ఘర్షణ చెలరేగింది.

పోలీసులు జోక్యం చేసుకుని పలువురిని అదుపులోకి తీసుకున్నారు. పలు పోలింగ్ బూత్‌ల్లో ఓట్లు ట్యాంపరింగ్ జరిగినట్టు ఆరోపణలు వచ్చాయి. సీఎం మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ కంచుకోటైన డైమండ్ హార్బర్‌లోని ఫల్తా నియోజకవర్గంలో పలు పోలింగ్ బూత్‌లలో ఓట్లు ట్యాంపరింగ్ జరిగినట్టు ఆరోపణలు వచ్చాయి. ఫల్తా నియోజక వర్గంలోని పలు పోలింగ్ బూత్‌ల్లో కమలం గుర్తు కనిపించకుండా చేసి, ఓటేయకుండా అధికారులు అడ్డుకుంటున్నారని బీజేపీ ఆరోపించింది.

## టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా
# లోకేష్ బాధ్యతల స్వీకరణ

(మొదటిపేజీ తరువాయి)

స్వీకరించింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు వన్‌సైడ్‌గా ఉంటాయని చెప్పారు. ఓటు బ్యాంక్ నిత్యం పెరుగుతూనే ఉండాలని చెప్పారు. మరో మూడేళ్లల్లో ఎన్నికలు వస్తాయని తెలిపారు. 2024 ఎన్నికల్లో వచ్చిన వాటి కంటే ఎక్కువ ఓట్లు ఈ సారి రావాలని, అప్పుడే బాగా పనిచేసినట్లు అని చెప్పారు. రాష్ట్రంలో చేసిన అభివృద్ధిని, ఇస్తోన్న సంక్షేమాన్ని, తెచ్చిన మార్పును, పడిన కష్టాన్ని ప్రజలకు చెబుదామన్నారు. ఎన్నో వడపోతలు, లెక్కలు, ఈక్వేషన్లతో కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు. సీనియర్లను గౌరవిస్తూ, కొత్తవారికి అవకాశాలు ఇస్తూ, కష్టపడిన వారికి చోటిస్తూ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతిపక్షంలో లోకేష్ చాలా కీలక పాత్ర పోషించారని, కేడర్‌ను నిరంతరం మోటివేట్ చేశారని తెలిపారు. అధికారంలోకి వచ్చాక పార్టీని గేరప్ చేశారని, శిక్షణ తరగతులు మొదలుకుని కార్యకర్తల సంక్షేమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. 20లక్షల మందికి ఉద్యోగాలిస్తామనే హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. లోకేష్ సమర్థను గుర్తించే వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించామన్నారు.

**ఫ్లెక్సీలు, కుర్చీల కోసం గొడవలొద్దు**

ఫ్లెక్సీల దగ్గర, ఫోటోల దగ్గర, కుర్చీల దగ్గర గొడవలొద్దని చంద్రబాబు అన్నారు. ఈ మధ్య కొన్ని సంఘటనలు జరిగాయని, తాను చాలా మనస్థాపానికి గురయ్యానని వెలల్లడించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సహా గ్రామ స్థాయి కార్యకర్తలు దీనిని గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు. నేతలు, కార్యకర్తలు అతిగా ప్రవర్తిస్తే ప్రజలు హర్షించరని తెలిపారు. తాను పవన్ కళ్యాణ్ చక్కగా ఉంటూ మంచి రిలేషన్ కొనసాగిస్తున్నామని, క్షేత్రస్థాయిలో ఉన్న కార్యకర్తలు కూడా ఇలానే వ్యవహరించాలని సూచించారు. బిజెపిని కలుపుకుని వెళ్లాలని, రాష్ట్రానికి, కేంద్రానికి గ్యాప్ లేదన్నారు. వన్‌టైం ఎమ్మెల్యేలుగా ఉండొద్దని, తాము లేకుండా ఎంపి నియోజకవర్గంలోకి రాకూడదనడం సరికాదన్నారు. రాష్ట్రప్రభుత్వం నిధులు తీసుకురావాలంటే వాటిని అడ్డుకునే ప్రయత్నం ప్రత్యర్థులు చేస్తున్నారని వైసిపి ఉద్దేశించి విమర్శించారు. క్రెడిట్ చోరీ వ్యాధితో మానసిక అనారోగ్యానికి గురైందని వ్యాఖ్యానించారు. 'మనది వికాసం, వాళ్లది విధ్వంసం' అని అన్నారు.

**బాధ్యత పెరిగింది : లోకేష్**

తనపై మరింత బాధ్యత పెరిగిందని టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో అందర్నీ కలిసి సమస్యలు విన్నానని, వాటిని పరిష్కరించే దిశగా పనిచేస్తూ వచ్చామన్నారు. 44 ఏళ్ల పార్టీ ప్రయాణంలో పడ్డాం, లేచామని, కానీ నిలబడ్డా మని, ఎప్పుడూ అధైర్యపడలేదని, అందుకు కారణం పార్టీ సిద్ధాంతాలన్నారు. గత రెండేళ్లల్లో సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల బండిలా నడిపిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం కొనసాగింపు అనేది చాలా ముఖ్యమని, అలా అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందు తుందన్నారు. గత ఐదేళ్లు చాలా నష్టపోయామని, విధ్వంస పాలన చూశామని విమర్శించారు.

2029లో మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారలోకి వచ్చే విధంగా పనిచేయాలన్నారు. అమరావతి పనులు వేగంగా జరు గుతున్నాయని తెలిపారు.. మంత్రి పయ్యావుల కేశవ్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, కొత్తగా పొలిట్ బ్యూరోకు ఎంపికైన ధనుంజరు, శ్రీదేవి ప్రసంగించారు.

## డిసెంబరు నాటికి
# అన్ని సేవలూ ఆన్‌లైన్‌లోనే

(మొదటిపేజీ తరువాయి)

54 లక్షల మంది ప్రజలు 1.78 కోట్ల సేవలు పొందినట్లు ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇప్పటి వరకు 24 లక్షల మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అన్ని సేవలనూ 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ పరిధిలోకి తీసుకొస్తే ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం ఉండదని సిఎం అభిప్రాయపడ్డారు. కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేస్తున్న డ్రోన్ సిటీ మొదటి దశ పనులు వేగంగా కొనసాగుతున్నాయని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు తీసుకొచ్చారు. ఇప్పటికే 8 సంస్థలకు భూములు కేటాయించగా, మే రెండో వారంలో ఈ సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నా యని చెప్పారు. డ్రోన్ సిటీ మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని, ఈ ఏడాది జులై నాటికి మొదటి దశ పనులు పూర్తి చేయాలని సిఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో సిసి కెమెరాల వినియోగం దేశంలోనే అత్యధికంగా ఉందని అధికారులు వెల్లడించారు. వీటి సహాయంతో నేర నియంత్రణ, మిస్సింగ్ కేసుల ట్రేసింగ్, వాహన దొంగతనాల పరిష్కారం వేగవంతం అవు తుందన్నారు. సిసి కెమెరాలు లేని ప్రాంతాల్లో ప్రైవేట్ కెమెరాల డేటాను సమగ్రంగా అనుసంధానించాలని సిఎం సూచించారు. శాటిలైట్ డేటాను ఆర్‌టిజిఎస్‌కు అనుసంధానం చేసి రియల్ టైమ్‌లో స్పందించే వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. ఇటీవల తిరు మల సమీప శేషాచల అటవీ అగ్ని ప్రమాదం వంటి ఘటనలపై ముందస్తు స్పందనకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. డీజిల్, పెట్రోల్ సరఫరా సమస్యపై ప్రభుత్వం తీసు కున్న చర్యలతో పరిస్థితి సాధారణ స్థితికి చేరిందని అధికారులు తెలిపారు. సమస్యలు తలెత్తే ముందు నుంచే స్పందించే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సీఎం ఆదేశించారు.

## రానున్న 2 రోజులు
# విభిన్న వాతావరణం
### - విపత్తుల నిర్వహణ సంస్థ

**అమరావతి - సూర్య వాస్తవం:**

రాష్ట్రంలో ఈ నెల 30, వచ్చే నెల ఒకటో తేదీల్లో విభిన్న వాతావరణ పరి స్థితులు నెలకొనే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. కొన్ని ప్రాంతాల్లో ఎండతీవ్రత, మరికొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన అకాల వర్షాలు పడే అవకాశం ఉందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టరు ప్రఖర్ జైన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గురువారం నాడు విజయనగరం జిల్లాలోని బొబ్బిలి, బొండపల్లి, రామభద్రపురం, పార్వతీపురం మన్యం జిల్లాలోని గరుగుబిల్లి, మక్కువ, పాచిపెంట, పార్వతీపురం, సాలూరు, సీతానగరం మండలాలు, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అనంతగిరి మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, మరో 20 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందన్నారు. మరోవైపు ద్రోణి ప్రభావంతో విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఉత్తరాంధ్ర జిల్లాలు, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్‌ఆర్ కడప, అన్నమయ్య జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు పొలాల్లో పని చేసే రైతులు, పశు కాపరులు చెట్ల కింద నిలబడరాదని హెచ్చరించారు.

## అమరావతిలో
# ఫైనాన్స్ సిటీ
### - సీడ్ బిజినెస్ డిస్ట్రిక్ట్ స్థానంలో నిర్మాణం
### - ఆదాయార్జనే లక్ష్యం
### - త్వరలో అధికారిక ప్రకటన

**అమరావతి - సూర్య వాస్తవం:**

రాజధాని అమరావతిలో సీడ్ బిజినెస్ డిస్ట్రిక్ట్ స్థానంలో ఫైనాన్స్ సిటీని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. దీనికి సంబంధించి ఇప్పటికే వివిధ దేశాలకు సంబంధించిన సంస్థలతో సంప్రదింపులు జరిపి, ప్రాథమిక ప్లానింగ్ రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రక్రియ పూర్తికాగానే ఫైనాన్స్ సిటీ నిర్మాణం గురించి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం నూతనంగా నిర్మిస్తున్న రాజధాని నగరానికి ఆదాయార్జనే లక్ష్యంగా ఫైనాన్స్ సిటీ నిర్మాణం ఉండనుంది. దీనిలో భాగంగా 1690 ఎకరాల్లో హైరైజ్ భవనాలు నిర్మించి, వాటిలో వివిధ కార్పొరేట్ సంస్థల కార్యాలయాలు ఏర్పాటు అయ్యేలా చూడటం, వాటి కార్యకలాపాల ద్వారా నగరానికి ఆదాయాన్ని సంపాదించడం ప్రభుత్వ లక్ష్యమని చెబుతున్నారు. హైరైజ్ భవనాలను ఐదు రకాలుగా నిర్మించాలని, వాటిని నేరుగా విక్రయించడం, లీజుకివ్వడం ద్వారా ఆదాయాన్ని రాబట్టుకోవచ్చని భావిస్తున్నారు. అలాగే బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడం ద్వారా ఇక్కడ భూమి విలువ కూడా మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. అయితే, ఎంత పెట్టుబడి పెట్టాలి. గతంలో మాదిరిగా ఒప్పందం చేసుకోవాలా, లేక సిఆర్డిఏ ఆధ్వర్యాన నిర్మించి ఇవ్వడం ద్వారా ఆదాయం రాబట్టుకోవాలా అనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. గతంలో సీడ్ బిజినెస్ డిస్ట్రిక్ట్ నిర్మాణం కోసం సింగపూర్ కు చెందిన సుర్బానా జురాంగ్ కన్సార్టియానికి 1694 ఎకరాలు కేటాయించిన సంగతి తెలిసిందే. 2019లో ప్రభుత్వం మారడంతో స్విస్ ఛాలెంజ్ ఒప్పందాన్ని అప్పటి ప్రభుత్వం రద్దు చేసుకోవడంతోపాటు ఒప్పందంలో అవినీతి ఉందనే పేరుతో పోలీసులు సింగపూర్ వెళ్లి విచారణ జరిపారు. దీన్ని అవమానంగా భావించిన సింగపూర్ ప్రతినిధులు ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించారు. 2024లో అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం సింగపూర్ ప్రతినిధులతో ఆ ప్రాజెక్టును పునరుద్ధరించేందుకు పలు దఫాలు చర్చలు జరిపినప్పటికీ ఫలితం లేకపోవడంతో దాని స్థానంలో ఫైనాన్స్ సిటీని నిర్మించాలని నిర్ణయించారు.

# సంపాదకీయం

## ఆప్...సోపాలు

ఒకప్పుడు ఆమ్‌ఆద్మీ పార్టీ పేరు వింటే చాలు, సగటు మనిషి ఛాతీ గర్వంతో మరో రెండు అంగుళాలు విశాలమయ్యేది. అవినీతిని అంతమొందించడంలో, ప్రజారంజకమైన పాలన అందించడంలో ఆ పార్టీ ముందుంటుందన్న ధైర్యం వారిలో అడుగడుగునా కనబడేది. కానీ, పద్నాలుగేళ్లు తిరిగేసరికి ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అవినీతి కూపంలో నిండా మునిగిపోయి, ఊపిరాడక సతమతమవుతున్న ఆ పార్టీ సగటు మనిషికి ఏనాడో దూరమైంది. ఈ పరిస్థితికి కొంతవరకూ ఆ పార్టీ అధినేత కారణం కాగా, మరికొంత కేంద్రంలో చక్రం తిప్పుతున్న ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా కారణం. ఈ మిత్రద్వయం తరచూ వేస్తున్న ఎత్తుగడలకు చిత్తవడం కేజ్రీ వంతవుతోంది. మద్యం కుంభకోణం కేసులు బనాయించి, ముఖ్యమంత్రినే అరెస్ట్ చేయించి, ఆ కేసుల ఆధారంగా పార్టీ పెద్దలపై అవినీతి ముద్ర వేసి, ఢిల్లీలో అధికారాన్ని చేజిక్కించుకున్న ఈ కమలనాథులు అంతటితో ఆగలేదు. రాజ్యసభ సభ్యులైన ఏడుగురు ఆమ్‌ఆద్మీ పార్టీ నేతలను తమవైపు తిప్పుకుని, బిజెపిలో విలీనం చేసుకోవడం తాజా పరిణామం.ఢిల్లీ మద్యం కేసులో సిబిఐ కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంతో రాబోయే పంజాబ్ ఎన్నికల్లో గెలుపు తమదేనని సంతోషిస్తున్న కేజ్రీవాల్‌కు ఆ సంబరం మూన్నాళ్ల ముచ్చటగా మిగిలింది. నిన్నటివరకూ తనకు, పార్టీకి కుడిభుజంలా నిలబడినవారు సైతం అకస్మాత్తుగా ఇలా 'ఫిరాయించడం'తో కేజ్రీ దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. ఆమ్‌ఆద్మీ పార్టీ పెట్టకముందునుంచీ కేజ్రీవాల్‌కు అత్యంత సన్నిహితులుగా మెలగిన రాఘవ్ చద్దా, స్వాతి మలీవాల్ వంటివారు సైతం బిజెపి గూటికి చేరిపోవడం వింతల్లోకెల్లా వింత. రాజ్యసభలో తమ బలాన్ని పెంచుకోవడం, రాబోయే పంజాబ్ ఎన్నికల్లో పాగా వేయడం లక్ష్యంగా మోడీ, షా ద్వయం తాజా వ్యూహానికి తెర తీశారన్నది విస్పష్టం. ఆప్ ఎంపిల చేరికతో రాజ్యసభలో బిజెపి సభ్యుల బలం 113కి చేరగా, ఎన్‌డిఎ బలం 146కు పెరిగింది. రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ (పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం) లో లొసుగులను ఆసరా చేసుకుని ఇలా ఇతర పార్టీల సభ్యులకు ఎర వేసినందుకు మోడీ, అమిత్ షాలను తప్పుబట్టడంలో తప్పేమీ లేదు. అయితే, ఒక రాజకీయ పార్టీ అధినేతగా ఉంటూ, పదేళ్లపాటు ఢిల్లీని పాలించి చాలినంత రాజకీయ, పాలనా అనుభవం గడించి కూడా.. ప్రత్యర్థుల ఎత్తుగడలను చివరిదాకా పసిగట్టలేకపోయినందుకు కేజ్రీవాల్‌నూ అంతే తప్పుపట్టాలి. ప్రాంతీయ పార్టీల పొడ అసలే గిట్టని భారతీయ జనతా పార్టీ పెద్దలు, వాటి ఊపిరి తీసేందుకు ఎంతకైనా తెగిస్తారనేది గత చరిత్రను తిరగేస్తే తెలుస్తుంది. దేశ రాజధానిలో తిష్ఠవేసుకుని కూర్చుని, తమకు పక్కలో బల్లెంలా మారిన ఆప్‌ను అంతమొందించాలన్నది మోడీ, అమిత్ షాల చిరకాల వాంఛ. అందులో చాలావరకూ కృతకృత్యులయ్యారన్నది ఢిల్లీలో అధికారాన్ని చేజిక్కించుకోవడంతోనే రుజువైంది. ఇక పంజాబ్ లోనూ ఆప్‌ను అధికారంనుంచి దింపడమే లక్ష్యంగా కేజ్రీవాల్ ఆరోపించినట్లు 'ఆపరేషన్ లోటస్'కు తెరతీశారు. మునుపటి ఎన్నికల్లో పంజాబ్‌లో ఆప్ విజ యం వెనుక కీలకపాత్ర పోషించిన రాఘవ్ చద్దాకు గాలం వేయడం అందులో భాగమే. అగ్నికి ఆజ్యం తోడైనట్లు, బిజెపి నేతల ఎత్తుగడలకు కేజ్రీవాల్ స్వయంకృతాపరాధాలు తోడయ్యాయి. అవినీతిని అంతం చేస్తానని నమ్మబలికిన ఆప్ అదే అవినీతికి ఆలవాలమైందన్న బిజెపి పెద్దల ఆరోపణలకు కేజ్రీవాల్ ఇంద్రభవనాన్ని తలదన్నుతూ కట్టుకున్న ఇల్లు, మద్యం కుంభకోణం వంటివి బలం చేకూర్చాయి. ఇప్పటికైనా మించింది లేదు. తమ పార్టీ నేతలు మరికొందరు చేజారకముందే ఆప్ అధినేత జాగ్రత్తపడటం మంచిది. వచ్చే ఏడాది ఆరంభంలో జరిగే పంజాబ్ ఎన్నికల్లో బిజెపి ఎత్తుగడలను తిప్పికొట్టేలా పదునైన వ్యూహాలను రచించగలగాలి.కొన్నేళ్లుగా పంజాబ్ లో పలువురు ఆప్ నాయకులను బిజెపి నయానో భయానో తమవైపు తిప్పుకోగలిగింది. ఈ తెలివిడి, రాజకీయ చతురత లేకనే ఆప్ అగ్రనేతలు ప్రత్యర్థులు పన్నిన ఉచ్చులో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. ప్రస్తుతం భారత రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది ఆమ్ ఆద్మీ పార్టీ నేత రాఘవ్ చద్దా బీజేపీలో చేరిక. ఆప్ కీలక నేతగా పేరున్న రాఘవ్, అనూహ్యంగా కాషాయ పార్టీలో చేరడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఆయన ఈ నిర్ణయం వెనుక కారణాలపై పలు ఊహాగానాలు చెలరేగుతుండగా, మాజీ క్రికెటర్ నవజ్యోత్ సింగ్ సిద్ధూ భార్య నవజ్యోత్ కౌర్ సిద్ధూ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. రాఘవ్ చద్దా బీజేపీలో చేరడానికి గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రానే ప్రధాన కారణమని ఆమె పేర్కొన్నారు. "రాఘవ్ చద్దా తన సోదరి పరిణీతి చోప్రా భర్త కావడంతో ఆయనను కాపాడుకోవడానికి ప్రియాంక ఈ నిర్ణయం తీసుకున్నారు" అని కౌర్ తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు రాఘవ్ వెనుక పడ్డారని, త్వరలోనే ఆయనపై ఈడీ దాడులు జరిగే అవకాశం ఉందని ప్రియాంకకు ముందే సమాచారం అందిందని ఆమె వెల్లడించారు. అందుకే తన చెల్లెలి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాఘవ్‌ను బీజేపీ వైపు మళ్లించారని కౌర్ పేర్కొన్నారు. అంతేకాకుండా, రాఘవ్ చద్దాకు ఆప్ అధిష్టానానికి మధ్య చాలా కాలంగా విభేదాలు ఉన్నాయని నవజ్యోత్ కౌర్ సిద్ధూ వివరించారు. పార్టీ కోసం రాఘవ్ సరిగా మాట్లాడటం లేదని ఆప్ నాయకత్వం భావించిందని, ఆ కారణంగానే వారి మధ్య గొడవలు ప్రారంభమయ్యాయని ఆమె తెలిపారు. ఏదైనా తప్పు జరిగినప్పుడు అప్పుడే గళం విప్పాలని, నాలుగేళ్ల తర్వాత మాట్లాడటం సరికాదని ఆమె అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ రాజకీయ మార్పు రాఘవ్ చద్దా సోషల్ మీడియా ఇమేజ్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపింది. బీజేపీలో చేరిన మరుసటి రోజే ఆయన ఇన్‌స్టాగ్రామ్‌లో 20 లక్షలకు పైగా (రెండు మిలియన్లు) ఫాలోవర్లను కోల్పోయారు. ఆప్ తన వ్యవస్థాపక సూత్రాలు, సిద్ధాంతాల నుంచి దూరంగా వెళ్లడంతో తాము బీజేపీలో విలీనమయ్యామని మీడియా సమావేశంలో చద్దా వెల్లడించారు.ఆప్ కోసం 15 ఏళ్లు నా రక్తం, చెమట ధారపోశాను.. సూత్రాలు, విలువలు, మౌలిక నైతికత నుంచి పార్టీ పూర్తిగా పక్కకు తప్పుకుంది" అని ఆయన అన్నారు. "రాజ్యాంగం ప్రకారం ఒక పార్టీకి చెందిన మొత్తం ఎంపీలలో మూడింట రెండు వంతుల మంది మరో పార్టీలో విలీనం కావచ్చు" అని తమ పార్టీలోని 10 మంది ఎంపీల బలాన్ని ప్రస్తావిస్తూ చద్దా తెలిపారు. "వారు ఇప్పటికే సంతకాలు చేశారు.. ఈ ఉదయం మేము సంతకాలు చేసిన లేఖలు, ఇతర పత్రాలతో సహా అవసరమైన అన్నింటిని రాజ్యసభ ఛైర్మన్‌కు సమర్పించడం... విలీనానికి అనుమతించడం చకచకా జరిగిపోయాయి. అవినీతికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంతో పుట్టిన ఆప్.. 14 ఏళ్ల తర్వాత పార్టీ చరిత్రలోనే అత్యంత కఠినమైన సవాళ్లలో ఒకదాన్ని ఎదుర్కొంటోంది.సినీ ప్రముఖులు కునికా సదానంద్, ప్రకాష్ రాజ్ వంటి వారు కూడా రాఘవ్ నిర్ణయంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం నవజ్యోత్ కౌర్ సిద్ధూ చేసిన ఈ కీలక వ్యాఖ్యలపై ఇప్పటివరకు ప్రియాంక చోప్రా, పరిణీతి చోప్రా లేదా రాఘవ్ చద్దా నుంచి ఎలాంటి స్పందన రాలేదు. అయితే, ఈ నిర్ణయం వెనుక నిజంగా ఇదే కథ ఉందా అనే ప్రశ్న ప్రజల్లో మొదలైంది. రాఘవ్ చద్దా రాకతో బీజేపీ బలం పెరుగుతుందా లేదా ఆమ్ ఆద్మీ పార్టీ దెబ్బతింటుందా అనేది వేచి చూడాలి.ఒకవైపు పార్టీ క్యాడర్‌ను కాపాడుకుంటూ, మరోవైపు ప్రత్యర్థుల వ్యూహాలను చిత్తుచేసేలా రాజకీయ వ్యూహరచన చేయగలిగితేనే పంజాబ్‌లో ఆప్ అధికారాన్ని నిలుపుకునేది. మద్యం కుంభకోణ కేసులో సిబిఐ కోర్టు ఇచ్చిన తీర్పును, తాజాగా తమ పార్టీ ఎంపిల విలీనం ఉదంతాన్ని ప్రజాక్షేత్రంలోకి బలంగా తీసుకువెళ్లగలగాలి. లేదంటే జాతీయ పార్టీగా గుర్తింపు తెచ్చుకున్న ఆమ్‌ఆద్మీ ఏ రాష్ట్రంలోనూ అధికారంలో లేకుండా పోయే పరిస్థితి దాపురిస్తుంది.

## పీజీ హాస్టల్లో పోలీసు వారు
# తనిఖీలు చేయాలి

**- దూదేకుల రఫీ, తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి**



**అనంతపురం -సూర్య వాస్తవం :** పీజీ హాస్టల్లో పోలీస్ వారు తనిఖీలు చెయ్యాలని తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి దూదేకుల రఫీ కోరారు. అమాయకులైన విద్యార్థినిలను ఉద్యోగం చేసే మహిళలను వారి ఆర్థిక సమస్యలను తెలుసుకుని హనీ ట్రాప్ చేసి వాళ్ళ జీవితాలను అయోమయం చేసిన కిలాడీ లేడీలను కఠినంగా శిక్షించాలని అనంతపురంలో ఉన్న పీజీ హాస్టల్లో పోలీసు వారు తనిఖీ చేసి ఇలాంటి కిలాడీ లేడీ లు ఉన్న వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అయన తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి దూదేకుల రఫీ వేడుకున్నారు

# మారని తమ్ముళ్లు...

**విజయవాడ -సూర్య వాస్తవం :** ఒకరి తర్వాత మరొకరు. ఒక ఇష్యూ తర్వాత మరో రచ్చ. ఎమ్మెల్యేలే కాంట్రవర్సీకి తెరలేపుతున్నారో..లేక వివాదాలే వాళ్లను వెతుక్కుంటూ వస్తున్నాయో తెలియదు కాని.. ప్రతి నెల రోజులకో ఎమ్మెల్యే తీరు ఇష్యూ అవుతోంది. టీడీపీ అధినేతకు హెడెక్ అవుతోంది. పర్సనల్ లైఫ్ వేరు. పబ్లిక్ లైఫ్ చాలా సున్నితమైంది. ప్రజా జీవితంలో ఉన్న నేతలు..వారి చుట్టున్న వాళ్లు చిన్న మిస్టేక్ చేసిన పెద్ద రచ్చ అవుతోంది. పొలిటికల్ లైఫే తలకిందులైన సందర్భాలు ఉన్నాయి. అందుకే చేసే ప్రతీ..మాట్లాడే ప్రతీ మాట ఎంతో ముఖ్యం. రాజకీయ నాయకులు అయితే ఎంత జాగ్రత్తగా ఉంటే అంత బెటర్. ఎంత ఆచితూచి వ్యవహరిస్తే అంత మంచిది. దూకుడే పేరు తెచ్చి పెట్టినా..ఆ దూకుడు స్వభావమే నట్టేట ముంచొచ్చు. సింపుల్ లివింగ్, లో ప్రొఫైల్..హై థింకింగ్‌కు అలవాటు పడిన వారికే బెటర్ పొలిటికల్ ఫ్యూచర్ ఉంటుందన్నది..సీనియర్ లీడర్లను చూస్తే అర్థమవుతోంది. ఎమ్మెల్యేలు సరిగ్గా ఉంటే సరిపోదు..వారి కుటుంబ సభ్యులు, అనుచరులు, సిబ్బంది అందరి ప్రవర్తన లెక్కలోకి వస్తుంది. చివరకు ఎమ్మెల్యేతో ఫోటో దిగిన వ్యక్తి ఏదైనా తప్పు చేసి దొరికినా..అది ఆ ప్రజాప్రతినిధి మెడకు చుట్టుకోవడం ..ఆయన సమాధానం చెప్పుకునే పరిస్థితులకు దారితీస్తుంది.ఏ పొలిటికల్ లీడర్ అయినా



గుర్తుంచుకోవాల్సిన విషయం ఏంటంటే..తాము చేసే ప్రతి పనిని ప్రజలు గమనిస్తున్నారని. అది పబ్లిక్ మీటింగ్‌లో కావొచ్చు. రోడ్డు మీద కావొచ్చు. ఎక్కడైనా ప్రవర్తన చాలా ముఖ్యం. ఎప్పుడూ ఏ రూపంలో వివాదంలో చిక్కుకోవాల్సి వస్తుందో చెప్పలేమ్. ఏ మాత్రం టంగ్ స్లిప్ అయినా..ఎక్కడ తమ బిహేవియర్ డిఫరెంట్‌గా కనిపించినా..మీడియా, సోషల్ మీడియా చెడుగుడు ఆడేస్తుంది. ఆ తర్వాత ఎన్ని వివరణలు ఇచ్చుకున్నా..ఎన్ని కవర్ డ్రైవ్‌లు చేసినా డ్యామేజ్ కంట్రోల్ అవడం కష్టం. ఒక ఎమ్మెల్యే చేసే మిస్టేక్ ఆయనకే పరిమితం కాదు. ఓవరాల్ పార్టీకి బ్యాడ్‌నేమ్ తెస్తున్న పరిస్థితి.టీడీపీ ఎమ్మెల్యేల విషయంలో సీన్ మరోలా ఉంది. ఎప్పుడూ ఎవరో ఒక ఎమ్మెల్యే వివాదాల్లో చిక్కుకోవడం..సీఎం చంద్రబాబు సీరియస్ అవడం కామన్ అయిపోయింది. అందరిదీ ఒక కథ అయితే..కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఎపిసోడ్ సమ్‌థింగ్ డిఫరెంట్. ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యే అయిన సురేంద్రబాబుకు నియోజకవర్గంలో మంచి పేరే ఉందంటున్నారు తెలుగు తమ్ముళ్లు. ఆయన ఎలాంటి కాంట్రవర్సీలు, అనవసర విషయాలకు జోలికి వెళ్లరని చెప్తున్నారు. కానీ టోల్ ప్లాజా ఎపిసోడ్‌లో ఆయన అనుచరులు చేసిన వీరంగం పెద్ద రచ్చ అయింది. చివరకు టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు రియాక్ట్ అయి కేసు నమోదు చేయాలని అధికారులను ఆదేశించే వరకు వచ్చింది.టోల్ గేట్ దగ్గర ఏం జరిగింది.. తప్పు ఎవరిదన్న విషయం పక్కన పెడితే జరగాల్సిన ఇష్యూ జరిగింది. టీడీపీ, కూటమి ప్రభుత్వంపై విమర్శలు రావడం..డ్యామేజ్ కంట్రోల్ కోసం చర్యలు తీసుకోవడం చకచకా జరిగిపోయాయి. అయినా చర్చకు, విమర్శకు అవకాశం ఇచ్చినట్లు అయింది. ఇక్కడ ఎమ్మెల్యే విషయంలో ఎవరికి ఎలాంటి అభ్యంతరం లేకున్నా..ఆయన ముందే టోల్ గేట్ సిబ్బందిపై అనుచరులు దాడి చేశారన్న వార్తలు తీవ్ర విమర్శలకు దారితీశాయి.సీఎం చంద్రబాబు పదేపదే ఎమ్మెల్యేలకు సూచిస్తున్నది ఇదే. పబ్లిక్ లైఫ్‌లో ఉన్నప్పుడు జాగ్రత్తగా ఉండాలి. చిన్న ఇష్యూనే కదా ఏం కాదు అనుకుంటే కుదరదు అంటూ పదే పదే హెచ్చరిస్తూ వస్తున్నారు. ప్రజాప్రతినిధుల బిహేవియర్ చాలా ఇంపార్టెంట్. జనం మన ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉంటారన్న విషయం గుర్తు చేస్తూనే ఉన్నారు. అయినా అక్కడక్కడ ఎమ్మెల్యేలు..పొరపాటుగానో..కావాలనో రచ్చకెక్కడం, ఇష్యూకు తెరలేపడం రెగ్యులర్ అయిపోయింది. అనవసర విషయాలు, కాంట్రవర్సీల్లో వేలు పెడుతున్న ఎమ్మెల్యేల విషయంలో ఇప్పటికే పలుసార్లు సీరియస్ అయిన సీఎం చంద్రబాబు..ఎన్నికల్లో టికెట్ల కేటాయింపు నాటికి కఠినంగా వ్యవహరించాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

## కూటమి ప్రభుత్వంపై
# ఉరవకొండలో వైఎస్సార్‌సీపీ నేతల ధ్వజం

### హనీ ట్రాప్, ఇంధన కొరతపై తీవ్ర విమర్శలు



**ఉరవకొండ : సూర్య వాస్తవం:** ఉరవకొండలో వైఎస్సార్‌సీపీ నాయకులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి మరియు ఇతర నేతలు చేసిన విమర్శలు గుప్పించారు. వై విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో లేని పెట్రోల్, డీజిల్ కొరత కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండటం ప్రభుత్వ వైఫల్యమని వారు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన హనీ ట్రాప్ ఘటనలో పోలీసుల, అధికార పార్టీ నాయకుల పాత్ర ఉందంటూ వారు ఆరో పించారు. ఈ విషయం లో గవర్నర్ జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. గత రెండేళ్లలో రూ. 3.50 లక్షల కోట్ల అప్పులు చేసినా అభివృద్ధి శూన్యమని, నిధులన్నీ కేవలం అమరావతికే కేటాయిస్తూ ఇతర ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శిం చారు. మంత్రి పయ్యా వుల కేశవ్ అండతో నియోజకవర్గంలో జూదం, కల్తీ మద్యం, ఇసుక, మట్టి అక్రమ రవాణా పెరిగిపోయాయని ఆరోపించారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. వ్యవసా యం: రైతులకు మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, వ్యవసాయ మంత్రి తీరు నిరాశాజనకంగా ఉందని పేర్కొన్నారు.ప్రభుత్వ అవినీతిని ఎండగట్టేందుకు గ్రామ, మండల స్థాయిల్లో కమిటీలను బలోపేతం చేస్తూ ప్రజల్లోకి వెళ్తామని వైఎస్సార్‌సీపీ నేతలు స్పష్టం చేశారు. జిల్లా అధికార ప్రతినిధి సిపి



వీరన్న మాట్లాడుతూ ఉరవ కొండ నియోజకవర్గం లో పేకాట ట్రాప్ నడుస్తుందని పల్లెటూర్లలో త్రాగడానికి మంచినీళ్లు లేవుగాని మద్యం మాత్రం ఏరులై పారుతుంది.అలాగే కౌకుంట్లలో మీరు నిర్వహించిన ప్రజాదర్బార్ లో చుట్టుపక్కల గ్రామాల నుంచి మీకు విన్నవించుకున్న సమ స్యల గురించి అధికారుల నుండి ఏమైనా సమాధానం ఇప్పించారా ఉరవకొండ పట్టణంలో ప్రతిరోజు తాగడానికి మంచినీళ్లు ఇస్తున్నారా అని ఏమైనా ప్రశ్నించారా అని అడుగుతున్న అలాగే వైస్సార్సీపీ ప్రభుత్వంలో విశ్వేశ్వరెడ్డి ఎమ్మెల్యే గా వున్నప్పుడు ఉదిరిపికొండ నుండి ఉరవకొండ వరకు 16 కోట్లు ఖర్చుపెట్టి నీళ్లు తెచ్చిన ఘనత మాది అలాగే నియోజకవర్గంలో రోడ్లు రైతు భరోసా కేంద్రాలు పెట్టి రైతులకు గిట్టుబాటు ధర కల్పించినాము ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడుకి ఒకటే చెబుతున్నా ఉరవకొండ నియోజకవర్గం మీద దృష్టి పెట్టి మా ప్రజలకు త్రాగడానికి గుక్కెడు మంచినీళ్లు ఇప్పించండి అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు గోవర్ధన్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి సిపి వీరన్న మండల నాయకులు పాల్గొన్నారు.



## మహేశ్వరి ఆటో ఫైనాన్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన తులసిరెడ్డి

**వేంపల్లె - సూర్య వాస్తవం:** కాంగ్రెస్ పార్టీ వేముల మండల శాఖ అధ్యక్షుడు చాగలేటి వెంకటేష్ కు చెందిన మహేశ్వరి ఆటో ఫైనాన్స్ కార్యాలయాన్ని బుధవారం వేంపల్లి లో వేంపల్లి- పులివెందుల రోడ్డులో రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి, కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త మీగడ అశోక్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ,సీనియర్ రాజకీయ నాయకులు ఉత్తన్న, నామా వినయ్, వేమయ్య,బద్రీనాథ్,రాజు,ఈశ్వరయ్య, పుల్లయ్య, వెంకటేశు సతీమణి మహేశ్వరి, తమ్ముడు వెంకట్ స్వామి,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మహేశ్వరి ఆటో ఫైనాన్స్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని,అదే విధంగా మహేశ్వరి ఆటో ఫైనాన్స్ దినదిన ప్రవర్ధమానం కావాలని ఆకాంక్షించారు.

## "పెన్నహోబిల క్షేత్రంలో బ్రహ్మోత్సవ కళ.. పల్లకీలో చేరుకున్న స్వామివారి ఉత్సవ విగ్రహాలు!"





**ఉరవకొండ - సూర్య వాస్తవం:** పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల ప్రారంభం భక్తులకు ఎంతో శుభసూచకం. అమిద్యాల గ్రామం నుంచి పల్లకీలో ఉత్సవ విగ్రహాలను తీసుకురావడం ఈ ఉత్సవాల్లో ఒక ప్రధాన ఘట్టం. ఉత్సవ విగ్రహాల రాకతో క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఆలయ అధికారులు, అర్చకులు మేళతాళాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. బుధవారం నుంచి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.

### నిష్పక్షపాతంగా వార్తలు రాసే విలేకరులపై
## దాడులు చేయడం హేయమైన చర్య



**పులివెందుల - సూర్య వాస్తవం:** సమాజంలో జరిగే తప్పులను ప్రశ్నిస్తూ నిష్పక్షపాతంగా వార్తలు రాసే విలేకరులపై దాడులు చేయడం హేయమైన చర్య అని పులివెందుల విలేకరులు నిదించారు. మంగళవారం తెల్లవారుజామున చిత్తూరు జిల్లా వి.కోట మండలం ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ నేపథ్యంలో హత్యను ఖండిస్తూ పులివెందుల ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా విలేకరులు పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ను కలిశారు. విలేకరిని హత్య చేసిన రౌడీషీటర్ తమీం ను కఠినంగా శిక్షించాలని వినతిపత్రం అందించారు. మళ్లీ ఇలాంటి ఘటనలకు ఎవరు పాల్పడకుండా నిందితుడి పట్ల కఠినంగా వ్యవహరించాలని కోరారు. విలేఖరి కుటుంబాన్ని ఆదుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

### కల్లుమడి గ్రామ వైసిపి నాయకులు సాకే కొండయ్య కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న
## రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్ రెడ్డి



**శింగనమల: సూర్య వాస్తవం:** శింగనమల మండలం, కల్లుమడి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు సాకే కొండయ్య కుమార్తె హేమలత మరియు మహేష్ ల వివాహ వేడుక తాడపత్రి పట్టణంలోని కళ్యాణ మండపంలో వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు వైఎస్సార్సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్ రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకుడు చామలూరు రాజగోపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కళ్యాణ మండపానికి చేరుకున్న వారికి సాకే కొండయ్య మరియు కుటుంబ సభ్యులు సాదరంగా ఆహ్వానం పలికారు.అనంతరం తరిమెల వంశీ గోకుల్ రెడ్డి, చాములూరు రాజగోపాల్ నూతన వధూవరులకు 'అక్షింతలు వేసి నిండునూరేళ్లూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం సేవా భవానికి నిదర్శనం

**వేంపల్లె సూర్య వాస్తవం:**



పులివెందుల రోడ్డులోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద షేక్ అహ్మద్ అలీ మరియు మహమ్మద్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ ఎం డి షబ్బీర్ మరియు వేంపల్లె మండల కన్వీనర్ ముని రెడ్డి ప్రారంభించారు. ఇటువంటి సామాజిక సేవలలో ముందు ముందు ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి పలు కార్యక్రమాలు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని వారు కోరారు. ఈ చలివేంద్రని ఏర్పాటుచేసిన అహమద్ అలీ మరియు మహమ్మద్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వేమా కుమార్, భద్ర, యాసిన్, మహమ్మద్, గంగాధర్ రెడ్డి, అల్తాఫ్, తక్కాల షరీఫ్, గంగాధర, చౌడయ్య (బాబు ). పాల్గొన్నారు

# విలేఖరి హత్య కిరాతకం

## నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా వి.కోట మండలం ఏబీఎన్ – ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డిని రౌడీషీటర్ తమీమ్ వెంటాడి కత్తితో నరికి చంపి బైక్ పై పారిపోవడం అత్యంత కిరాతకం, దారుణం అని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లిలో తులసి రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ నిందితుని వెంటనే అరెస్ట్ చేసి, చట్టపరంగా కఠినంగా శిక్షించాలని, జగన్మోహన్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి నానాటికీ తీసికట్టు నాగంబట్లు అన్నట్లు తయారైందని,శాంతి భద్రతలు అదుపు తప్పాయని, ప్రభుత్వం సకాలంలో చర్యలు తీసుకోకపోతే రాష్ట్రంలో ఆటవిక పాలన సాగుతుందని తులసి రెడ్డి హెచ్చరించారు. ప్రతిరోజు ఏదో ఒకచోట ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఇటీవల కడప నగరంలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో పెద్ద దస్తగిరి ని నిందితులు నరికి చంపారు.

ఈ ఘటన మరువక ముందే చిత్తూరు జిల్లా వి. కోటలో విలేఖరి జగన్మోహన్ రెడ్డి హత్యకు గురయ్యారు. ప్రభుత్వం ఇప్పటికైనా మాటలు తగ్గించి శాంతి భద్రతల మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలని తులసి రెడ్డి సూచించారు. మీడియా సమా వేశంలో కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మీగడ అశోక్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, సురేష్,నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పండుగ మేడేని జయప్రదం చేయాలి



### కార్మిక హక్కులను హరించేలా తీసుకొస్తున్న లేబర్స్ కోర్సును రద్దు చేయాలని..
### కార్మికుల తమ హక్కులను సాధించుకున్న రోజుకు గుర్తుగా మే డే జయప్రదం చేయాలని..
### కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్
## సీఐటీయూ నాయకులు పిలుపు

**పులివెందుల - సూర్య వాస్తవం:** పనిచేసే కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి సాధించుకున్న దినం మే డే, మేడే స్ఫూర్తితో కార్మికులు భారతదేశంలో తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ వ్యతిరేకిస్తూ మే డే ను జయప్రదం చేయాలని కడప జిల్లా కమిటీ సభ్యులు గఫూర్,సలీమా బుధవారం గఫూర్ డ్రైవింగ్ స్కూల్ నందు మీడియా సమావేశం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ 140సంవత్సరాల క్రితం ప్రాణాలర్పించి కార్మికులు మే డే సాధించుకున్నారని పేర్కొన్నారు.లేబర్ చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమని తెలిపారు.8గంటల పని దినాన్ని రద్దుచేసి 12గంటల పని దినాన్ని అమలు చేయడం కోసం లేబర్ కోర్సును తీసుకురావడం దారుణమని విమర్శించారు. కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.స్కీం వర్కర్ల పరిస్థితి ఆగమగోచరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపల్,విద్యుత్,అత్యవసర విభాగాల కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉందని పేర్కొన్నారు.సిమెంట్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల దుస్థితి మరింత ఘోరమని తెలిపారు.అసంఘటిత రంగ కార్మికులు ఆటో,బిల్డింగ్,తోపుడు,హమాలి,బీడీ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు గిట్టుబాటు ధరలు లేకపోవడం,భద్రతా,రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.పనిచేస్తే తినాలి లేకుంటే పస్తులతో ఉండాలని చెప్పారు.ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు.ఎనిమిది గంటల పని దినం వ్యతిరేకంగా తీసుకొస్తున్న లేబర్ కోర్సు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులు సాధించిన స్ఫూర్తితో మే ఒకటో తేదీన మేడే దినోత్సవం ప్రతి కార్మికుడు నిర్వహించుకోవాలని కోరారు.సమావేశంలో సిఐటియు నాయకురాలు సుధా పాల్గొన్నారు.

# ఈయన లాయర్ కాదట కదా

## పవన్ కళ్యాణ్ ని టార్గెట్ చేసిన జడ శ్రవణ్



## జడ శ్రవణ్ ని హెచ్చరించిన జనసేన నాయకులు

**వేంపల్లె సూర్య వాస్తవం:** జనసేన పార్టీ పులివెందుల ఇంచార్జ్ డాక్టర్. హరీష్ నేతృత్వంలో జనసేన పార్టీ వేంపల్లి నాయకులు గోసుల ఆంజనేయులు మాట్లాడుతూ, మాజీ న్యాయమూర్తి ప్రస్తుత లాయరుగా అని చెప్పుకుంటూ జై భారత్ టీం పార్టీ అధినేతగా ఉన్నటువంటి జడ శ్రావణ్ ని నోరు అదుపులో పెట్టుకోవాలని, నీవు మాట్లాడేటప్పుడు నీ అర్హత ఏందో ఒక్కసారి ఆలోచించాలని మాట్లాడారు. పవన్ కళ్యాణణ్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధః పాతాళాని కి తొక్కుతాను అని అన్నాడని ఇతను విమర్శించారు. ఎన్ అన్నాడు. అన్న విధంగానే ప్రతిపక్ష పార్టీని అధః పాతాళానికి తొక్కారు. ఇది ప్రజలందరికీ తెలిసిన విషయమే. ముందు నీ గురించి నీవు తెలుసుకో అందరికీ లాయర్ అని చెప్పుకుంటూ జీవితం సాగిస్తున్నావు నీవు అసలు లాయరువేనా, నీకు ఏపీబార్ కౌన్సిల్లో నీకు స్థానం ఉందా, ఏపీ బార్ కౌన్సిల్ లిస్టులో నీ పేరు లేదు. నిన్ను అడ్వకేట్ గా ఏపీ బార్ కౌన్సిల్ గుర్తించలేదు. 2030 పేజీల డాక్యుమెం టేషన్ లో 39,498 మంది ఆంధ్రప్రదేశ్లో లాయర్లు ఉన్నారు అందులో నీ పేరు ఉందేమో ఒక్కసారి వెళ్లి చూసుకో, నివా మా నాయకుడు గురించి మాట్లాడేది. ఇద్దరు వ్యక్తులు డిసిప్లిన్ కింద ఏపీ బార్ కౌన్సిల్లో నీపై కేసులు పెట్టారు. అడ్వకేట్ యాక్ట్ ప్రకారం సెక్షన్ (35)(45) ప్రకారం నీపై బార్ కౌన్సిల్లో కేసులు ఉన్నాయి. మీరు తాడిగొట్లలో పోటీ చేస్తే నీకు వచ్చిన ఓట్లు 71. ఒక్క సారీ నీ అర్హత ఏంటో నీకు తెలుస్తుందా. ప్రభుత్వ ఆఫీసుల్లో పవన్ కళ్యాణ్ ఫోటోలు ఉండకూడదు సినిమాలు చేయకూడదు అని మా నాయకుడిని టార్గెట్ చేస్తూ నీవు మాట్లాడతావా, నీకు అర్హత ఉందా, నీవు మా నాయకుడు గురించి మాట్లాడి పెద్ద స్టార్ అవుదామనుకుంటున్నావా, నీవు మా నాయకుని కాలిగోటికి కూడా సరిపోవు అంటూ ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సుధీర్ రెడ్డి, శ్యామ్, దేవా, ఇడుపులపాయ జయచంద్ర, లక్ష్మణ్,ముక్తార్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పోర చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం

### ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని ప్రారంభించిన వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల - సూర్య వాస్తవం అర్బన్:** ఉచిత కంటి పోర చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని వైకాపా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లు అన్నారు. బుధవారం స్థానిక బాకరాపురంలోని వెంకటప్ప మెమోరియల్ పాఠశాలలో కంభం తిరుమలరెడ్డి ధర్మపత్ని రామ లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటిపుర చికిత్స కార్యక్రమాన్ని వైకాపా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ నేత్రాలయ పుట్టపర్తి, కంభం తిరుమలరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఐదో తేదీ వరకు ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఏటాకంభం తిరుమలరెడ్డి ధర్మపత్ని రామ లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు తిరుమల్ రెడ్డి ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారన్నారు. కంటి పరీక్షలు నిర్వహించుకున్న వారికి మాత్రలు, అద్దాలు, ఉచితంగా అందజేయడంతోపాటు వారికి భోజన సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, వైకాపా నాయకులు కొంగనపల్లి రవి, పద్మనాభ రెడ్డి, కొమ్మది నరసింహారెడ్డి చెన్నూరు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

Truth of News సూర్య వాస్తవం http://www.suryavastavam.in

## ఏపీ కార్ల్ సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన దామోదర్ నాయుడు



**పులివెందుల-సూర్య వాస్తవం:** పులివెందుల నియోజకవర్గ పరిధిలోని ఏపీ కార్ల్ సంస్థ నూతన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా దామోదర్ నాయుడు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన శ్రీనివాస ప్రసాద్ బదిలీ కావడంతో,ఆయన స్థానంలో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్‌గా ఉన్న దామోదర్ నాయుడును ప్రభుత్వం ఇక్కడ నియమించింది. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పశుసంవర్ధక రంగంలో మరింత పురోగతి సాధించేందుకు, సంస్థ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మరియు సిబ్బంది పాల్గొని నూతన సీఈఓకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆంధ్రజ్యోతి జర్నలిస్టు హత్య అత్యంత కిరాతకం

### అన్నమయ్య డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్



**రాయచోటి-సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా వి.కోట మండలం ఏబీఎన్ ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డిని రౌడీషీటర్ తమీమ్ వెంటాడి కత్తితో నరికి చంపడం అత్యంత కిరాతకమని, దారుణమని అన్నమయ్య డిసిసి చీఫ్ సెక్రెటరీ అమీర్ అన్నారు. బుధవారం ఆంధ్రపత్రిక విలేకరితో ఆయన మాట్లాడుతూ ఎవడైనా ఎంతటి వాడైనా నిందితుని వెంటనే పోలీసులు అరెస్ట్ చేసి, చట్టపరంగా కఠినంగా శిక్షించాలని, జగన్మోహన్ కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు. ప్రజలకి ప్రభుత్వానికి మధ్య వారిది గా పనిచేస్తున్న జర్నలిస్టులకు రాష్ట్రంలో రక్షణ కరువైందని అన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టులపై రౌడీ షీటర్లు ఎలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వాలు ఒక ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## గుత్తి లో ఫ్రీ బస్సులు ఎత్తెయ్యా లంటూ మహిళ ఆగ్రహం



**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి బస్టాండ్ లో ఫ్రీ బస్సుల వల్ల ప్రతిరోజు ఇబ్బందులు పడుతున్నా మని మహిళా ప్రయాణికులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. పెద్దవడు గూరు మండలం కిస్టిపాడుకి చెందిన మహిళలు అనంతపురం వెళ్ల డానికి గుత్తి బస్టాండ్ కు వచ్చారు. బస్సులు పాయింట్లో ఆపకుండా బస్టాండ్ వె నుక నుంచే వెళ్లిపోతున్నాయన్నా రు. బస్సుల కోసం చూసీ ఓపిక నశిం చిందన్నారు. మహిళలంటే అంత చు లకన ఏంటని టికెట్ కొనలేని దీనస్థి తిలో ఎవరూ లేరని,దయచేసి ఈ ఫ్రీ బస్సులు ఎత్తేయాలని మండి పడ్డా రు. కండక్టర్ పై ఫిర్యాదు


## రైతు కంట కన్నీరు: చేతికొచ్చిన అరటి తోటను తగులబెట్టిన దుండగులు



**కూడేరు - సూర్య వాస్తవం:** కూడేరు మండలం, కదర కుంట గ్రామం. రైతు పయ్యావుల ప్రవీణ్ పొలంలో సుమారు 3000 అరటి చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. పంటతో పాటు తోటలోని డ్రిప్ పరికరాలు పూర్తిగా దగ్ధమ య్యాయి. సుమారు 6 లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు సమాచారం. రైతు ఆవేదనదుండగులు కావాలనే తోటకు నిప్పు పెట్టారని, దీనివల్ల తను కోలుకోలేని దెబ్బ తిన్నానని రైతు ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తా తనకు న్యాయం చేయాలని మరియు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన కోరుతున్నారు.

## పలు వివాహ వేడుకల్లో బీటెక్ రవి దంపతులు

### నూతన వధూవరులను ఆశీర్వదించిన జడ్పిటిసి -ఇంచార్జ్





**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బీటెక్ రవి నియోజకవర్గంలోని పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు చెందిన పలు వివాహ వేడుకలకు సతీసమేతంగా పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి తో కలిసి హాజరయ్యారు.లి లిఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి వివాహ శుభాకాంక్షలు తెలుపుతూ వివాహ బంధం అతి పవిత్రమైనదని తెలియజేశారు అనంతరం ఆయా వివాహ వేడుకల్లో బీటెక్ రవి దంపతులను ఆప్యాయంగా పలకరించగా వారితో కళ్యాణ మండపాల్లో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు తుగుట్ల మధుసూదన్ రెడ్డి, వేముల మండల టిడిపి నాయకులు పార్థసారథి రెడ్డి, మా రెడ్డి భరత్ రెడ్డి, టిడిపి నాయకులు గంగాధర్ రెడ్డి ,కార్యకర్తలు అభిమానులు ఆయా వివాహ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రులే మిన్న

### వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ





**?వెంకటగిరి, సూర్య వాస్తవం:** పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రైవేట్ ఆసుపత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రులే ప్రస్తుతం బ్రహ్మాండంగా సేవలు అందిస్తున్నాయని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు. ఆయన స్థానిక జనజ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని వార్డులు, ఫార్మసీ, ఎక్స్-రే గదిని పరిశీలించి, రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలలో పేదవాడికి కూడు, గూడు, ఆరోగ్యమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా దొరకని ఖరీదైన మందులను ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. అత్యుత్తమ అర్హతలు కలిగిన వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్నారని, ప్రజలు అనవసరంగా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి అప్పులపాలు కావొద్దని, ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**300వాా ఎక్స్-రే మిషన్ మంజూరుకు కృషి**

ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న 100వాా ఎక్స్-రే మిషన్ స్థానంలో, అధునాతన 300వాా ఎక్స్-రే మిషన్ అవసరం ఉందని వైద్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. వెంటనే స్పందించిన ఆయన, ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నూతన ఎక్స్-రే మిషన్ మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

**వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి:**

ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. వడదెబ్బకు గురైన వారిని తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే, వారికి అవసరమైన అన్ని రకాల చికిత్సలు అందించేలా వైద్యులను ఆదేశించారు.

### జర్నలిస్టులపై దాడులు, హత్యలు క్షమించడానికి నేరం

# నిందితులను కఠినంగా శిక్షించాలి

### పులివెందుల జనసేన పార్టీ ఇంచార్జ్ డా. హరీష్



**వేంపల్లె - సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా వి.కోట మండల ఆంధ్ర జ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డిని అతి దారుణంగా హత్య చేసిన నిందితులపై పోలీసులు ఇనుప పాదం మోపాలని, నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. మెతక వైఖరి అవలంబించి ,లా అండ్ ఆర్డర్ దెబ్బతింటే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని జనసేన పార్టీ పులివెందుల ఇంచార్జ్ డాక్టర్. హరీష్ మాట్లాడారు . జనసేన పార్టీ వేంపల్లె నాయకులు గోసుల ఆంజనేయులు తో కలిసి ఘటనపై తీవ్రంగా ఖండించారు . వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై దారుణంగా హత్యకు గురైన ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి పోరాట పటిమ రాష్ట్ర పత్రిక రంగంలో ఒక చిరస్మరణీయమైన సంఘటనగా నిలిచిపోతుందన్నారు. హత్యకు గురైన విలేఖరి జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి ఏబీఎన్ ఆంధ్రజ్యోతి యాజమాన్యం కోటి రూపాయల పరిహారాన్ని చెల్లించి రాష్ట్ర పత్రిక రంగంలో ... చేశారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రాష్ట్రంలో ఇలాంటి భయానక సంఘటనలు తిరిగి జరగకుండా ఉండేలా కఠిన వైఖరితో పోలీసులు వ్యవహరించాలని కోరారు. అతి కిరాతకమైన ఈ హత్యను రాష్ట్రంలోని విద్యావంతులు మేధావులు ముక్తకంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రజ్యోతి ఏబీఎన్ యాజమాన్యంపై నిరంకుశ ధోరణితో దాడులకు తెగబడిన వైఎస్ఆర్ పార్టీ రాష్ట్రంలో ఇప్పటికే పుట్టగతులు లేకుండా పోయిందని, ఆ పార్టీ దౌర్జన్యాలను దురాగతాలను ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని, విలేఖరులకు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సుధీర్ రెడ్డి, దేవా, శ్యామ్,ఇడుపులపాయ జయచంద్ర, థామస్, అంజి, ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

# గండి క్షేత్రంలో వైభవంగా మహా సంప్రోక్షణ,కుంభాభిషేక మహోత్సవాలు

### గోడపత్రికలను ఆవిష్కరించిన బీటెక్ రవి

**చక్రాయపేట - సూర్య వాస్తవం:** వైఎస్ఆర్ కడప జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం,గండి క్షేత్రం లోని శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మే నెలలో భారీ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి బుధవారం ఆవిష్కరించారు.



స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సర వైశాఖ బహుళ సప్తమి అనగా మే 8వ తేదీ శుక్రవారం నుండి మే 13వ తేదీ బుధవారం వరకు మహా సంప్రోక్షణ,జీర్ణోద్ధారణ మరియు మహా కుంభాభిషేక మహోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి.

?ఆరు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

?08-05-2026 శుక్రవారం అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయని

?09-05-2026 శనివారం రామసహస్ర లక్ష తులసీ అర్చన,

?10-05-2026 ఆదివారం సీతాసహస్రనామ లక్ష కుంకుమార్చన,

?11-05-2026 సోమవారం అంజనేయ సహస్రనామ నాగవల్లిదళార్చన,

?12-05-2026 మంగళవారం హనుమజ్జయంతి రోజున మూలమూర్తికి సహస్ర కలశాభిషేకము,

?13-05-2026 బుధవారం మహాపూర్ణాహుతి, సర్వదర్శనము,అన్నదాన వితరణ మరియు ప్రాకారోత్సవముతో వేడుకలు ముగియనున్నాయని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.?ఈ మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరుతోంది. ఈ కార్యక్రమ నిర్వహణలో ఆలయ ధర్మకర్తలు మరియు పురోహితులు పర్యవేక్షణ వహించనున్నారని తెలిపారు.

# అత్యంత వైభవంగా నిత్య కళ్యాణ మూర్తుల బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## అందంగా ముస్తాబైన రామాపురం క్షేత్రం

**సూర్య వాస్తవం - కమలాపురం:** అత్యంత పురాతన విగ్రహ దేవతా మూర్తులు శ్రీ మహాలక్ష్మి మోక్షనారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికందర షణ్ముఖ









సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శ్రీ సంజీవిని మూలిక సహిత వీరాంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైయస్సార్ కడప జిల్లా కమలాపురం మండలం శ్రీ రామాపురం పుణ్య క్షేత్రంలో బుధవారం ఉదయం ఘనపాటి వేద పండితులు ,పవిత్ర మంత్రోచ్చారణల తో బ్రహ్మోత్సవాల పూజ సేవలు ప్రారంభమయ్యాయి నేటి నుంచి మే నెల మూడవ తేదీ ఆదివారం వరకు అత్యంత వైభవంగా కనుల పండుగ గా బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. హరిహరాదు లైన ఇద్దరు దేవత మూర్తులకు ఒకే వేదికపై నిత్య కళ్యాణం జరిగే రామాపురం మహా పుణ్యక్షేత్రంలో ముగ్గురు దేవత మూర్తులకు బ్రహ్మోత్సవాలు ఒకేసారి జరుగుతుండడం కూడా ఈ క్షేత్రం ప్రత్యేక విశిష్టత .ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల త్రయోదశి నుంచి బహుళ విధియ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఈ ఆలయంలో పరిపాటిగా వస్తోంది .ఆలయ ప్రధాన సేవకులు కాశీ బట్ల సత్య సాయినాథ్ శర్మ దంపతులు సాయినాథ శర్మ సోదరుడు శివరామ శర్మ కంకణ ధారణతో వేద పండితులు బ్రహ్మోత్సవాల పూజలకు శ్రీకారం చుట్టారు.

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో పేరందిన సలక్షణ ఘనపాటి వంశీకృష్ణ మధ్యప్రదేశ్ కు చెందిన వేద ఘనపాటి శివ కశ్యప్ ఇతర వేద పండితుల నిర్వహణ లో గణపతి పూజ స్వస్తివాచకము కలశ స్థాపన గోపూజ మృత్సం గ్రహణం యాగశాల ప్రవేశం మూలవి రాట్ ల ఆవాహనతో ఘనంగా పూజలు ప్రారంభించారు. సాయంత్రం మాడవీధులలో మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామిని వల్లి దేవసేన షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్లను వృషభ అశ్వ వాహనాలపై ఊరేగింపు నిర్వహించారు. ఎండలు మండుతున్నప్పటికీ విశేష సంఖ్యలో భక్తులు బ్రహ్మోత్సవాలకు హాజరు కావడం ప్రత్యేక విశేషం ఆలయ ప్రధాన అర్చకులు ప్రదీప్ శర్మ బ్రహ్మోత్సవాల కార్యనిర్వాహక వేద పండితులు రామనపల్లి వెంకటేశ్వర శర్మ నెమలి అప్పాజీ స్వామి బ్రహ్మోత్సవాల పూజా సేవలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సహకారం అందిస్తున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు భోజన సదుపాయాలు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు . పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ సేవకులు గుండం వెంకటేశ్వర రెడ్డి పుల్లా హరి నంద్యాల మహేష్ కల్లూరు జనార్దన్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఇందిరెడ్డి సుబ్బారెడ్డి భూపాళం సాయి షకూర్ నామాల రమేష్ గుండాల ఆంజనేయులు,ఆది శ్రీనివాసులు తదితరులు బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల సేవకులుగా . ఈ సందర్భంగా ఆలయ ప్రధాన సేవకులు సత్య సాయినాథ్ శర్మ మాట్లాడుతూ భక్తుల పాలిట కొంగుబంగారమైన మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సంజీవిని మూలికా సహిత వీరాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు విశేష సంఖ్యలో భక్తులు రావాలని పిలుపునిచ్చారు.

### వైస్ భాస్కర్ రెడ్డికి ఫ్రీ బెయిల్

# వైసీపీ నేతల ఆనందోత్సాహం

## ఆంజనేయ స్వామికి 101 టెంకాయలు కొట్టి మొక్కు చెల్లించిన వైకాపా నాయకులు





**పులివెందుల సూర్య వాస్తవం:**

పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ వైకాపా వైయస్ భాస్కర్ రెడ్డి కి న్యాయస్థానం ఫ్రీ బెయిల్ మంజూరు చేయడంతో పులివెందుల పట్టణంలోని వైకాపా నాయకులలో ఆనంద ఉత్సవం వెల్లివిరిసింది. బుధవారంపులివెందుల పట్టణంలోని తూర్పు ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం వైయస్ భాస్కర్ రెడ్డికి ఫ్రీబెయిల్ వచ్చిన సందర్భంగా ఆంజనేయ స్వామికి కడియాల లక్ష్మి బ్రదర్స్ఆధ్వర్యంలో 101 టెంకాయ స్వయంగా వారి చేతుల మీదుగా కొట్టి మొక్కు చెల్లించారు. ఈ కార్యక్రమంలో భాగంగాముందుగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందని వారు అన్నారు. చేయని తప్పుకు శిక్ష విధించాలని చూస్తే భగవంతుడు ఆయనను కాపాడడం జరిగిందన్నారు. భాస్కర్ రెడ్డికి ఫ్రీ బెయిల్ రావడం వైసిపి నేతలలో కార్యకర్తలలో కొత్త ఉత్సాహం ఆనందంగా ఉందన్నారు. నీతి నిజాయితీ నిదానంగా తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొంగనపల్లి మురళి, సోపాల వీర, వెంకటసుబ్బయ్య, బ్యాటరీల ప్రసాద్, మాజీ కౌన్సిలర్ ఖాదర్, హరి, శ్రీరామ్, అంబక పల్లె బాలుడు తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ద్వజ స్తంభ ప్రతిష్ట లో పాల్గొన్న

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుమ్మనూరు ఈశ్వర్

### - ప్రత్యేక అలంకరణలో భోగేశ్వరుడు



**పామిడి -సూర్యవాస్తవం:** పామిడి పట్టణం నందు ప్రసిద్ధి గాంచిన ప్రముఖ దేవాలయం శ్రీ. భోగేశ్వర దేవాలయం నందు బుధవారం భోగేశ్వర స్వామి వారి పునః ప్రతిష్ట మరియు ద్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఆలయ కమిటీ వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఆయన తనయుడు యువనేత పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈసందర్బంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాశీ ఈశ్వర్, మాట్లాడుతూ భోగేశ్వర స్వామి వారి పునః ప్రతిష్ట కార్యక్రమం ద్వజ స్తంభ ప్రతిష్ట, కలశం, కుంబాభిషేకం, శాంతి కళ్యాణం పూజ కార్యక్రమం లో పాల్గొని స్వామి వారి దివ్యాశిసులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో పామిడి పట్టణ మండల కూటమి నాయకులు, కార్యకర్తలు భక్తదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### పులివెందుల గడ్డపై

## పసుపు జెండాను బలోపేతం చేయడమే నా ప్రథమ లక్ష్యం


### తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రమాణస్వీకారం



**పులివెందుల - సూర్య వాస్తవం:** మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవంలో భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేశారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈ ప్రమాణస్వీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ , పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి, ముఖ్యంగా పులివెందుల నియోజకవర్గంలో పార్టీ కేడర్‌ను సమన్వయం చేస్తూ రామగోపాల్ రెడ్డి చేసిన సేవలను గుర్తించిన అధిష్ఠానం, ఆయనకు ఈ కీలక బాధ్యతను అప్పగించింది.

ఈ సందర్భంగా భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ "నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన చంద్రబాబు నాయుడు కి, లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా, కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని జాతీయ స్థాయిలో మరింత ముందుకు నడిపించేందుకు నా వంతు కృషి చేస్తాను. పులివెందుల గడ్డపై పసుపు జెండాను మరింత బలోపేతం చేయడమే నా ప్రథమ లక్ష్యం," అని పేర్కొన్నారు. అనంతరం, నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు చంద్రబాబు నాయుడు మరియు లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా



**పులివెందుల- సూర్య వాస్తవం:** పులివెందుల సీనియర్ తెదేపా నాయకులు మాజి అంకాలమ్మ దేవస్థాన కమిటీ ఛైర్మెన్ కదిరి. గంగాధర్ రెడ్డి కుమారుడు వివాహం బుధవారం పులివెందుల పట్టణంలోని శ్రీకర్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా, రాష్ట్ర టిఎన్ టి యుసి అధికార నల్లగారి. భాస్కర్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్. ఖాసీం వల్లి, తుమ్మల పల్లె విశ్వనాథ్ రెడ్డి, షేక్. సమద్ లు హాజరయ్యి నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వివాహాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు ఆప్యాయంగా పలకరించగా వివాహ వేడుకల్లో టిడిపి శ్రేణులు ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నార్పల మండలం బొందల వాడ గ్రామంలో

## ఘనంగా కోలాటం, చెక్కభజన



**నార్పల-సూర్య వాస్తవం:** నార్పల మండల పరిధిలోని బొందలవాడ గ్రామంలో కట్టెల కోలాటం, చెక్క భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు, స్థానిక ప్రజల ఆధ్వర్యంలో బీసీ కాలనీలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో వేడుకలు నిర్వహించారు. వెంకట్ వకుల ఫౌండేషన్ చైర్మన్ ఆలం వెంకట నరసానాయుడు చేతుల మీదుగా కలశపూజ, గణపతి పూజలతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. రాత్రి 8 గంటల నుంచి ప్రారంభమైన కోలాటం, చెక్కభజన కార్యక్రమం తెల్లవారుజామున 6 గంటల వరకు కొనసాగాయి. ప్రత్యేక అలంకరణలు, రంగురంగుల లైటింగ్, సౌండ్ సిస్టమ్ మధ్య ఏర్పాటు చేసిన వేదికపై యువత సమన్వయంతో కోలాటం ప్రదర్శించి ఆకట్టుకున్నారు. మధురమైన గేయాలు, వాయిద్యాలతో పాటు వినోదభరితమైన చెక్క భజన పద్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ సందర్భంగా రామాయణం, మహాభారతం నుంచి భక్తి గీతాలతో పాటు సినీ గీతాలు కూడా వినిపించాయి. ఈ కార్యక్రమంలో బొందలవాడ గ్రామ ప్రజలు మరియు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని తిలకించి ఆనందంగా గడిపారు

## అడివి శేష్ సినిమాలకు

# పోస్టర్ల ఖర్చు రాలేదా?



టాలీవుడ్ మోస్ట్ టాలెంటెడ్ యంగ్ హీరో అడివి శేష్ ప్రస్తుతం సెలెక్టీవ్‌గా సినిమాలు చేస్తూ వరుస విజయాల్ని సొంతం చేసుకుంటున్నారు. -మేజర్- సినిమాతో పాన్ ఇండియా లెవెల్లో భారీ బ్లాక్ బస్టర్‌ని సొంతం చేసుకుని నార్త్‌లోనూ సత్తా చాటారు. రీసెంట్‌గా -డెకాయిట్ ఓ లవ్ స్టోరీ-తో మరో హిట్‌ని తన ఖాతాలో వేసుకోవడమే కాకుండా ప్రముఖుల ప్రశంసల్ని సైతం సొంతం చేసుకుని ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా నిలిచాడు. అయితే తను గత కొంత కాలంగా వరుస విజయాల్ని దక్కించుకోవడానికి ఓ బలమైన కారణం ఉందని ఇటీవల ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు.సమర్పకుడు సి.హెచ్. సతీష్ కుమార్ కెరీర్ ప్రారంభంలో అడివి శేష్ వరుస ఫ్లాపుల్ని, డిజాస్టర్లని ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఇదే విషయాన్ని తాజాగా అడివి శేష్ వెల్లడించి తనలో వచ్చిన మార్పులని చెప్పుకొచ్చారు. ఇండస్ట్రీలోకి ప్రవేశించిన తొలి నాళ్లలో తాను ఎదుర్కొన్న వైఫల్యాలని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకుని తనని తాను ఎలా మార్చుకున్నాడన్నది స్పష్టం చేశారు. పోస్టర్ ఖర్చులు కూడా తిరిగి రాని గడ్డు పరిస్థితులను ఎదుర్కోన్నానని తెలిపారు. ఆ వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకుని కేవలం నటుడిగానే కాకుండా, నిర్మాతల ఆర్థిక ప్రయోజనాలను కూడా దృష్టిలో పెట్టుకునే నిర్మాతల నటుడిగా మారేలా చేశాయట. ఈ సందర్భంగా సంచలన దర్శకులు రామ్ గోపాల్ వర్మ, అనురాగ్ కశ్యప్‌ల గురించి పలు ఆసక్తికర విషయాలని పంచుకున్నారు. వీరి నుంచి అడివి శేష్ ఎన్నో మెలకువలు, పాఠాలు నేర్చుకున్నారట. వర్మ రూపొందించిన -సత్య- మూవీలోని -భీకూ మాత్రే- పరిచయ సన్నివేశం తనను ఎంతగానో ప్రభావితం చేసిందన్నారు. ఒక గ్యాంగ్‌స్టర్ తన కుటుంబంతో వ్యాపార వ్యవహారాలను ఎంత సాధారణంగా నిర్వహిస్తాడో ఒకే ఒక్క షాట్‌లో చూపించిన తీరు ఏ పుస్తకాల్లో దొరకని వర్మ మ్యాజిక్- అన్నారు. హీరోగా, రైటర్‌గా మల్టీటాలెంట్‌ని ప్రదర్శించడం వెనకున్న రహస్యాన్ని కూడా ఈ సందర్భంగా ఓపెన్ చేశారు శేష్. తనని తాను ఓ నటుడిగా నిలబెట్టుకోవడానికి ఈ మల్టీ టాస్కింగ్ తప్పదని భావించాడట. -మేజర్- సినిమా విషయంలో అదే ఫాలో అయ్యానని, అలా చేయడం తనకు బాగా ప్లస్ అయిందని, దాంతో నిర్మాతలు తనని నమ్మడం మొదలు పెట్టారని చెప్పుకొచ్చారు. సినిమా నిర్మాణంలో -మేజర్- తనకు లగ్జరీ లభించిందని, తన సృజనాత్మకతను తగ్గిస్తుందన్న కారణంతో పబ్లిసిటీ, పీఆర్ స్టంట్‌లపై ఆధారపడలేదన్నారు. పూరి 'మ్యూజింగ్స్' సందేశం ఒక నటుడిగా నిర్మాతలకు లాభాల్ని తెచ్చి పెట్టడమే తనకు అత్యంత ముఖ్యమని, మేజర్ సినిమా వారం రోజుల్లోనే బాక్సాఫీస్ వద్ద, ఓటీటీ రైట్స్ పరంగా రూ.65 కోట్ల వరకు రాబట్టి నిర్మాతలకు లాభాల్ని అందించిందన్నారు. ఒక సినిమా నిర్మాణ సమయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటానని, ప్రతి రోజు నిర్మాణ వ్యయం ఎంత అవుతుందో తెలుసుకుంటూ ఉంటానని, దానికి అనుగుణంగా కేర్ తీసుకుంటూ ఖర్చుని అదుపు చేస్తుంటానని తెలిపారు.

అడివి శేష్ అలా తను చేసే ప్రతి సినిమాని తన సినిమాగా భావించి బడ్జెట్, వర్కింగ్ డేస్ విషయంలో డైరెక్టర్‌ని మించి జాగ్రత్తలు తీసుకుంటున్నాడు కాబట్టే తనతో సినిమాలు చేయాలని నిర్మాతలు ముందుకొస్తున్నారు. ఇదే ఫార్ములాని అడివి శేష్ ఫాలో అయితే హీరోగా తనకు తిరుగే ఉండదు.

# లండన్ ప్రేమ కథతో ఆనంద్ దేవరకొండ

## 'ఎపిక్'.. టీజర్ వచ్చేసింది

- 'బేబీ' హిట్ జోడీ మళ్లీ మ్యాజిక్
- ఆదిత్య హాసన్ మార్క్ కామెడీ
- యూకే నేపథ్యంలో సాగే ప్రేమకథ
- ఆకట్టుకుంటున్న సినిమా టీజర్



బేబీ' బ్లాక్ బస్టర్ తర్వాత ఆనంద్ దేవరకొండ, వైష్ణవీ చైతన్య జంటగా నటిస్తున్న చిత్రం 'ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్'. '#90ం: ఏ మిడిల్ క్లాస్ బయోపిక్' వెబ్ సిరీస్‌తో ప్రేక్షకులను మెప్పించిన ఆదిత్య హాసన్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ టీజర్ బుధవారం విడుదలై ఆసక్తిని రేకెత్తిస్తోంది.


'#90ం' సిరీస్‌లో మెప్పించిన ఆదిత్య పాత్ర చుట్టూనే ఈ సినిమా కథ తిరుగుతుంది. మధ్యతరగతి కుటుంబంలో పెరిగిన ఆ యువకుడు ఇంటి సభ్యుల ఒత్తిడితో పైచదువుల కోసం యూకే వెళతాడు. అక్కడ వైష్ణవీ చైతన్యతో ప్రేమలో పడితే ఎలాంటి పరిణామాలు ఎదురయ్యాయనేది ఈ టీజర్‌లో చూపించారు. ఆనంద్ దేవరకొండ తన సహజ సిద్ధమైన నటనతో మధ్యతరగతి యువకుడిగా ఒదిగిపోయారు.

పక్కా లోకల్ అబ్బాయి ఫారిన్ వెళితే పడే ఇబ్బందులను కామెడీగా చూపిస్తూనే, మరోవైపు ఎమోషనల్ లవ్ ట్రాక్‌ను కూడా ఆదిత్య హాసన్ టచ్ చేసినట్లు టీజర్‌ను బట్టి తెలుస్తోంది. యూకే నేపథ్యంలోని విజువల్స్ చాలా కలర్‌ఫుల్‌గా ఉన్నాయి. ఆనంద్, వైష్ణవి మధ్య కెమిస్ట్రీ మరోసారి వర్కవుట్ అయ్యేలా కనిపిస్తోంది. ఫస్ట్ సెమిస్టర్ అని టైటిల్‌లో ఉండటంతో ఇది యూత్, స్టూడెంట్స్ ఆడియన్స్‌ను టార్గెట్ చేసినట్లు స్పష్టమవుతోంది.

# రేపే థియేటర్లలోకి ధనుష్ 'కర

ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానున్న ధనుష్ 'కర'
తమిళంతో పాటు తెలుగులోనూ ఏకకాలంలో విడుదల
పీరియడ్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రం
ఖ/యూ సర్టిఫికెట్, 2 గంటల 41 నిమిషాల రన్‌టైమ్
హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన కొత్త సినిమా 'కర' ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. తమిళంతో పాటు తెలుగులోనూ ఈ చిత్రం ఏకకాలంలో విడుదల కాబోతోంది. విఘ్నేష్ రాజా దర్శకత్వం వహించిన ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి.




1991 గల్ఫ్ యుద్ధం నాటి పరిస్థితులు, దేశంలో ఏర్పడిన ఇంధన సంక్షోభం నేపథ్యంలో ఈ సినిమాను పీరియడ్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కించారు. ఇప్పటికే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రానికి ఖ/యూ సర్టిఫికెట్ జారీ చేశారు. సినిమా నిడివి 2 గంటల 41 నిమిషాలుగా ఖరారైంది.

తెలుగులో ఈ సినిమాను విఘ్నేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఆర్ స్టార్ లాజిస్టిక్స్ పతాకాలపై సీహెచ్ సతీష్ కుమార్, రాజేష్ కుమార్ బొబ్బర విడుదల చేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ధనుష్ స్వయంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'కర' ఒక సాధారణ వ్యక్తి అసాధారణ పరిస్థితుల్లో చిక్కుకున్న కథ అని, దర్శకుడు విఘ్నేష్ అద్భుతమైన ప్రతిభ ఉన్న వ్యక్తి అని ప్రశంసించారు.ంలో ధనుష్ సరసన మమితా బైజు హీరోయిన్‌గా నటించగా, జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ పతాకంపై ఇషారి కె. గణేష్ ఈ చిత్రాన్ని నిర్మించారు.



# హడలెత్తించిన హెడ్, క్లాసెన్

- ముంబయిపై భారీ లక్ష్యాన్ని ఛేదించిన సన్ రైజర్స్
- రికెల్టన్ శతకం వృధా



ముంబయి: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)సీజన్-19లో తొలిసారి ముంబయి ఇండియన్స్ బ్యాటర్లు రాణించినా.. సన్ రైజర్స్ బ్యాటర్లూ అదేస్థాయి ప్రదర్శనను కనబర్చి మ్యాచ్ ను ముగించారు. వాంఖడే స్టేడియంలో తొలుత ముంబయి బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడారు. దీంతో ముంబయి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 243 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. అనంతరం సన్ రైజర్స్ ఓపెనర్లు హెడ్-అభిషేక్ తొలి వికెట్ కు 8.4 ఓవర్లలో 129 పరుగుల జతచేసి భారీ పునాది వేశారు. హెడ్ (76; 30బంతుల్లో4ఫోర్లు, 8సిక్సర్లు) అర్ధ శతకానికి తోడు అభిషేక్(45; 24 బంతుల్లో 4 ఫోర్లు, 3సిక్సర్లు)ధనా ధన్ బ్యాటింగ్ తో మెరిసారు. వీరిద్దరి ఔటయ్యాక క్లాసెన్ 24బంతుల్లోనే శతకం బాది సన్ రైజర్స్ ను విజయ తీరాలకు చేర్చాడు.దీంతో సన్ రైజర్స్ 18.4 ఓవర్లలో కేవలం 4వికెట్లు కోల్పోయి 249 పరుగులు చేసి గెలిచింది. ఇషాన్ కిషన్ (0) నిరాశపరిచినా.. నితీశ్ కుమార్ (21) రాణించాడు. ముంబయి బౌలర్లు ఘజన్ ఫర్ కు రెండు, బౌల్ట్, హార్దిక్ కు ఒక్కో వికెట్ దక్కాయి.

టాస్ గెలిచిన ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. దీంతో ఓపెనర్లు ర్యాన్ రికెల్టన్, విల్ జాక్స్ ఆరంభం నుంచే సన్‌రైజర్స్ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు కేవలం 7.1 ఓవర్లలోనే 93 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ప్రమాదకరంగా మారిన ఈ జోడీని నితీశ్ రెడ్డి విడదీశాడు. జాక్స్ ఔటైన తర్వాత వచ్చిన సూర్యకుమార్ యాదవ్ (5)నిరాశపరిచినా, రికెల్టన్ మాత్రం తన జోరును కొనసాగించాడు. మరోవైపు, నమన్ ధీర్ (22), కెప్టెన్ హార్దిక్ పాండ్యా (31)తమ వంతు సహకారం అందించారు. ముఖ్యంగా, హార్దిక్ పాండ్యా రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. రికెల్టన్ 223.64స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి సన్‌రైజర్స్ బౌలర్లను హడలెత్తించాడు. చివరి వరకు క్రీజ్ లో నిలిచి ముంబయి భారీ స్కోరుకు దోహదపడ్డాడు. సన్‌రైజర్స్ బౌలర్లలో ప్రఫుల్ హింగే రెండు వికెట్లు పడగొట్టినప్పటికీ 4ఓవర్లలో 54 పరుగులు సమర్పించు కున్నాడు. ఈషాన్ మలింగ, సాకిబ్ హుస్సేన్, నితీశ్ కుమార్ రెడ్డి తలో వికెట్ తీశారు.

**స్కోర్ బోర్డు...**

ముంబయి ఇండియన్స్ : విల్ జాక్స్ (సి)ఇషాన్ (బి) నితీశ్ కుమార్ 46, రికెల్టన్ (నాటౌట్) 123, సూర్యకుమార్ (సి) అభిషేక్ (బి) ఈషన్ మలింగ 5, నమన్ ధీర్ (సి) హర్ష్ దూబే (బి) ప్రతుల్ హిండే 22, హార్దిక్ (సి) క్లాసెన్ (బి) షకీబ్ హుసైన్ 31, తిలక్ వర్మ (సి) క్లాసెన్ (బి) ప్రతుల్ హిండే 7, రోబిన్ మించ్ (నాటౌట్) 1, అదనం8. (20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 243 పరుగులు.

వికెట్ల పతనం: 1/93, 2/110, 3/165, 4/221, 5/232

బౌలింగ్: కమిన్స్4-0-39-0, ప్రతుల్ హింజే 4-0-54-2, ఈషన్ మలింగ 4-0-29-1, హర్ష్ 3-0-50-0, షకీబ్ హుసైన్ 3-0-39-1, నితీశ్ కుమార్ 2-0-31-1.

సన్ రైజర్స్ హైదరాబాద్ : అభిషేక్ (సి) బౌల్ట్ (బి) ఘజన్ ఫర్ 45, హెడ్ (సి) జాక్స్ (బి) హార్దిక్ 76, ఇషాన్ (బి) ఘజన్ ఫర్ 0, క్లాసెన్ (నాటౌట్) 65, నితీశ్ కుమార్ (సి) సూర్యకుమార్ (బి)బౌల్ట్ 21, సలీల్ అరోరా (నాటౌట్) 30, అదనం 12. (18.4 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 249 పరుగులు.

వికెట్ల పతనం: 1/129, 2/129, 3/133, 4/213

బౌలింగ్: బౌల్ట్ 4-0-41-1, బుమ్రా4-0-54-0, జాక్స్1-0-19-0, ఘజన్ ఫర్ 4-0-51-2, అశ్విని కుమార్ 2-0-41-0, హార్దిక్ పాండ్యా 3.4-0-39-1.

ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ : క్లాసెన్

# చివరి గ్రూప్ మ్యాచ్‌లో

## పోరాడి ఓడిన భారత్

### - చైనా చేతిలో 2-3తో ఓటమి

హోర్సెన్స్(డెన్మార్క్) : థామస్ కప్ చివరి లీగ్ మ్యాచ్ లో భారత పురుషుల జట్టు చైనా కు ముచ్చెమటలు పట్టించింది.తొలి రెండు మ్యాచుల్లో 2-0తో వెనుకబడిన భారత్ ఆ తర్వాత జరిగిన సింగిల్స్ మ్యాచ్ లో గెలిచింది.కానీ ఆ రివర్స్ తొలి డబుల్స్ లో ఓడినా..ఆ తర్వాత జరిగిన చివరి సింగిల్స్ లో ప్రణయ్ సంచలనం సృష్టించాడు.దీంతో భారత జట్టు 2-3తో చైనాకు ధీటుగా పోరాడి ఓటమిపాలైంది.పురుషుల డబుల్స్ లో చిరాగ్ శెట్టి-సాత్విక్ సాయిరాజ్ తోపాటు పురుషుల సింగిల్స్ లో లక్ష్యసేన్ చైనా షట్లర్లకు ముచ్చెమటలు పట్టించారు.మూడు సెట్ల హోరా హోరీ పోరులో చివర్లో ఓటమిపాలయ్యారు. పురుషుల డబుల్స్ లో తొలుత చిరాగ్ శెట్టి-సాత్విక్ జంట 13-21, 21-13, 24-26తో చైనా డబుల్స్ జోడీ లాంగ్ వెల్ కింగ్-వాంగ్ చేతిలో ఓడారు.దీంతో భారత్ 0-1తో చైనా కంటే వెనుకబడింది.ఇక తొలి సింగిల్స్ లో లక్ష్యసేన్19-21, 21-8, 21-21తో సన్ ఫెంగ్ చేతిలో ఓడాడు.దీంతో భారతజట్టు 0-2తో వెనుకబడింది. రెండో సింగిల్స్ లో ఆయుశ్ శెట్టి సంచలనం నమోదు చేశాడు.తొలి గేమ్ను 17-21తో చేజార్చుకున్నా..ఆ తర్వాత రెండు గేమ్ లను 21-13, 21-15తో గెలిచాడు.దీంతో భారత్ 1-2తో వెనుకబడింది. రివర్స్ పురుషుల డబుల్స్ లో చిరాగ్-సాత్విక్13-21, 21-13, 15-21తో ఓడారు.ఐదో,చివరి మ్యాచ్ లో ప్రణయ్ 20-22, 21-19, 21-11తో ప్రపంచ 23వ ర్యాంకర్ లూ జంగ్ జూను ఓడించి సంచలనం నమోదు చేశాడు. గురువారం నుంచి క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లు జరగనున్నాయి. దీంతో గ్రూప్-ఎ టాపర్ గా చైనా జట్టు నేరుగా క్వార్టర్స్ కు చేరింది.



## కనేకల్లు వీఆర్వో ల సంఘం ఏకగ్రీవం



**కనేకల్లు - సూర్య వాస్తవం :** కనేకల్లు మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘంను తాసిల్దార్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కనేకల్లు మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులుగా కె.పి నాగిరెడ్డి, బ్రహ్మసముద్రం వీఆర్వో , కార్యదర్శి గా ఎం రుద్రప్ప కణేకల్ -3 వీఆర్వో , కోశాధికారిగా పర్వీన్, గరుడచేడు వీఆర్వో , ఉపాధ్యక్షులుగా .కుళ్ళాయిస్వామి, సొల్లాపురం వీఆర్వో మరియు సంయుక్త కార్యదర్శిగా . రామ్మూర్తి హణకనహళ్ వీఆర్వో ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . నూతనముగా ఎన్నికైన వీఆర్వో లకు తహశీల్దార్ బ్రహ్మయ్య అభినందనలు తెలిపి కణేకల్ మండలం నందు ప్రజలకు మంచిగా సేవలు అందించి కణేకల్లు మండలంకు మంచి పేరు తీసుకురావలసినదిగా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ విశ్వనాథ్ ఆర్ ఎస్ డి టి విజయ్ కుమార్ ఆర్ ఐ సందీప్ వీఆర్వో పవన్ కుమార్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గాండ్లపెంటలో పెట్రోల్ బంక్ తనిఖీ



**గాండ్లపెంట - సూర్య వాస్తవం న్యూస్:** మండలంలోని గాండ్లపెంట పెట్రోల్ బంక్‌ను తహసిల్దార్ బాబురావు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బంక్‌లో ఇంధన నిల్వలను పరిశీలించారు. పెట్రోల్ (మీా) 6003 లీటర్లు, డీజిల్ (ఌణ) 4537 లీటర్లు స్టాక్‌లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. తనిఖీల సమయంలో సంబంధిత సిబ్బందికి తగిన సూచనలు చేశారు.అదేవిధంగా, పెట్రోల్ బంక్ యాజమాన్యానికి క్యాన్లు, లీటర్ బాటిళ్లలో ప్రైవేటుగా ఇంధనం అమ్మకూడదని, వాహనాలు మరియు ద్విచక్ర వాహనాలకు మాత్రమే ఇంధనం సరఫరా చేయాలని తహసిల్దార్ బాబురావు ఆదేశించారు.

## మండలంలో 'స్వచ్ఛ పథం'



**గాండ్లపెంట - సూర్య వాస్తవం న్యూస్ :** మండలంలో బుధవారం 'స్వచ్ఛ పథం' కార్యక్రమాన్ని ఎంపీడీవో రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. గాండ్లపెంట-- రాయచోటి ప్రధాన రహదారి వెంట ఉన్న చెత్తను తొలగించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## పామిడిలో హింగుళికాంబిక అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి



**పామిడి -సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా పామిడిలో బుధవారం నాడు కొలువుదీరిన శ్రీ హింగుళికాంబిక అమ్మవారిని శాసనమండలి సభ్యుడు వై. శివరామిరెడ్డి దర్శించుకున్నారు. ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా ఆలయానికి విచ్చేసిన ఆయన, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.
?అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ శివరామిరెడ్డిని ఘనంగా సత్కరించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. గుంతకల్లు నియోజకవర్గ పరిధిలోని ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గద్దర్ జ్ఞాన కళా స్మృతివనం శంకుస్థాపన





**హైదరాబాద్ - సూర్య వాస్తవం :** బుధవారం నాడు అంబేద్కర్ విద్యానికేతన్ ట్రస్ట్ , మహాబోధి విద్యా లయ రూపకర్త గద్దరన్న సమాధి దగ్గర " గద్దరన్న జ్ఞాన కళా స్మృతివనం " భూమి పూజ గద్దరన్న విమలమ్మ చేతులు మీద జరిగింది. గద్దర్ స్మృతివనం అందమైన ఆకృతి రూపొంది ఆగస్టు నెలలో గద్దరన్న వర్ధంతి రోజున రూపుదిద్దుకోనుంది. గద్దర్ జ్ఞాన కళా స్మృతివనం మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో రూపొంది ప్రజలకు చేరువ అవుతుందని అంబెద్కర్ విద్యానికేతన్ ట్రస్ట్ ఛైర్మెన్ శ్రీమతి విమలమ్మ తెలిపారు.

విజ్ఞానదాయకంగా గద్దరన్న ఆశయాల ప్రతిబింబం ఈ స్మృతివనం, ఇక్కడ బౌద్ధ ఆరామ ఆకృతిలో పంచశీల, ధ్యానం చేసు కోవడానికి వీలుగా స్మృతిమందిరం రూపొందు కుంటుందని నిర్వాహకులు తెలియజేసారు. కార్యక్రమంలో గద్దరన్న కుమారుడు సూర్య కిరణ్, కుమార్తె వెన్నెల గద్దర్ ఛైర్ పర్సన్ తెలంగాణ సాంస్కృతిక సారథి, ట్రస్ట్ సభ్యులు జె బి రాజు ఐఏఎస్, డా యం. సురేష్ బాబు, డా .సుధీర్, డా. శ్రీకాంత్ కుటుంబ సభ్యులు, మహాబోధి విద్యాలయం కార్యనిర్వాహక అధికారి రాము, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది గద్దర్ అభిమానులు స్నేహితులు తదితరులు హాజరైనారు.

## గణిత మంజరిలో

# అసత్యాలను పొందుపరచారు

**-డా. యం. సురేష్ బాబు**
**అధ్యక్షుడు, ప్రజాసైన్స్ వేదిక**

**అనంతపురం - సూర్య వాస్తవం :** నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ రూపొందించిన కొత్త 9వ తరగతి గణిత పాఠ్యపుస్తకం, సింధు-సరస్వతి నాగరికతను గ్రిడ్-ఆధారిత ఆలోచనను ఉపయోగించిన మొదటి క్రమబద్ధమైన నాగరికతగా పేర్కొంది. ఉజ్జయినీ (మధ్యప్రదేశ్) ప్రాచీన ప్రపంచంలో కేంద్ర రేఖాంశంగా గుర్తించబడిందని అలాగే ఆధునిక సంఖ్యా వ్యవస్థకు పునాది వేయడంలో ఋగ్వేదం కీలక పాత్ర పోషించిందని ఈ పుస్తకం తాతాచార్యులకు పీర్ల పండుగకు ముడి పెడుతోంది

**గణిత మంజరి పార్ట్ I**

9వ తరగతి గణిత పాఠ్యపుస్తకం- 'గణిత మంజరి పార్ట్ I పేరుతో 196 పేజీల ఈ పాఠ్యపుస్తకం గత వారం విడుదలైంది. 196 పేజీల ఈ పాఠ్యపుస్తకం ప్రాచీన గణిత పద్ధతులను మరియు అనేకమంది ప్రాచీన భారతీయ పండితుల కృషిని ప్రముఖంగా చూపుతుంది. పాత పాఠ్యపుస్తకం ప్రాచీన భారతదేశం గురించి పరిమితమైన సూచనలు మాత్రమే చేసేది. కానీ కొత్త పుస్తకం 'ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్' ని విస్తృతంగా అనుసంధానించింది. వేదాంగ జ్యోతిష్యం నుండి ఒక శ్లోకంతో ఇది ప్రారంభమవుతుంది, ఇది ఖగోళ శాస్త్రంపై ప్రపంచంలోని అత్యంత పురాతన గ్రంథాలలో ఒకటిగా ఎన్సీఈఆర్టీ పేర్కొంది.

ప్రాచీన భారతీయ గణిత శాస్త్రవేత్త బౌధాయనను "కోఆర్డినేట్ జ్యామితికి పునాది వేసిన వ్యక్తి"గా ఈ పుస్తకం గుర్తిస్తోంది. 14వ శతాబ్దపు గణిత శాస్త్రవేత్త మాధవ "కాల్కులస్ అని పిలువబడే గణిత రంగానికి జన్మనిచ్చారని" బ్రహ్మగుప్త "సున్నా , రుణ సంఖ్యలను బీజగణిత విలువలగా ఉపయోగించడాన్ని క్రమ బదీ కరించారని" పేర్కొంది.పాత 9వ తరగతి గణిత పాఠ్యపుస్తకం సింధు లోయ నాగరికతను ప్రస్తావిస్తూ, "అత్యంత అభివృద్ధి చెందిన మరియు ప్రణాళికాబద్ధమైన" నగరాలు, కొలతల (మెన్సురేషన్) వాస్తవిక వినియోగం గురించి పేర్కొంది. యజ్ఞగుండాల నిర్మాణానికి ఉపయోగించే వైదిక కాలపు "సుల్బసూత్రాల" (జ్యామితీయ నిర్మాణాల మాన్యువల్స్) గురించి కూడా ప్రస్తావించింది. అయితే, ఈ అభివృద్ధిని పాత పాఠ్య పుస్తకం "ప్రయోగాత్మకమైనది" "క్రమబద్ధీకరణ లేనిది" అని పేర్కొంది.కొత్త పాఠ్యపుస్తకం ప్రకారం, "గ్రిడ్-ఆధారిత ఆలోచన" అంతరిక్షంలోని బిందువుల స్థానాలను నిర్వచించడానికి అవసరమైన జ్యామితి "భారతదేశంలో లోతైన మూలాలను కలిగి ఉంది". సింధు-సరస్వతి నాగరికతలో వేల సంవత్సరాల క్రితమే నగర వీధులు ఖచ్చితత్వంతో నిర్మించబడ్డాయని, ఇది అప్పటికే ఒక కోఆర్డినేట్ వ్యవస్థ అని పుస్తకం పేర్కొంది. బౌధాయన తూర్పు-పడమర ఉత్తర-దక్షిణ రేఖలను ఉపయోగించి "బౌధాయన-పైథాగరస్ సిద్ధాంతాన్ని" అభివృద్ధి చేశారని, తద్వారా కోఆర్డినేట్ జ్యామితికి పునాది వేశారని ఈ పుస్తకం పేర్కొంది.అదే అధ్యాయంలోని ఒక పేరా ఇలా చెబుతోంది, "ప్రాచీన ప్రపంచంలో కనీసం క్రీస్తుపూర్వం 4వ శతాబ్దం నాటి సిద్ధాంతాలలో ఉజ్జయినీని కేంద్ర రేఖాంశంగా పేర్కొన్నారు,

దీని ఆధారంగానే ఇతర ప్రాంతాల దూరాన్ని కొలిచేవారు." నాలుగు క్వాడ్రంట్ల కార్టీసియన్ విమానాలను బ్రహ్మగుప్త పని లేకుండా అధ్యయనం చేయడం "అసాధ్యం" అని, ఎందుకంటే ఆయన సున్నా, రుణ సంఖ్యలను బీజగణిత విలువలగా క్రమబద్ధీకరించారని ఈ పుస్తకం పేర్కొంది. పాత పాఠ్యపుస్తకంలో సున్నా ఆవిష్కరణ గురించి చర్చించలేదు. కొత్త పుస్తకం సున్నా మూలాలను ప్రాచీన భారతీయ ఆలోచనలకు ఆపాదిస్తూ, ఋగ్వేదం "10 ఘాతాల (పవర్స్ ఆఫ్ 10) ఆధారంగా సంఖ్యా వ్యవస్థకు పునాది వేసింది" అని పేర్కొంది.ఉపనిషత్తులు, బౌద్ధ సాహిత్యంలో 'శూన్యత' అనే భావన ధ్యానం , నిశ్చలతతో ముడిపడి ఉందని, ఇది గణితశాస్త్రంలో సున్నాగా పరిణామం చెందిందని పుస్తకం వివరిస్తుంది.పాత పాఠ్యపుస్తకం ఆర్యభట్ట గురించి క్లుప్తంగా పేర్కొంటే, కొత్త పుస్తకం 499 సీఈ లో ఆయన పై విలువను 62832/20000 = 3.1416గా ఇచ్చారని, దీన్ని "ఆసన్న" (సుమారుగా) అని వర్ణించారని పేర్కొంది. అలాగే, బ్రహ్మగుప్త సూచించిన 3.1622 విలువను అరబ్ ప్రపంచం మరియు మధ్యయుగ ఐరోపా శతాబ్దాల పాటు అనుసరించాయని తెలిపింది.మాధవ యొక్క 'అనంత శ్రేణి' సూత్రం గణిత శాస్త్రంలో ఒక "పెద్ద మార్పు" అని పేర్కొంది.

వృత్తాలను కత్తిరించడం నుండి సంఖ్యల విశ్లేషణాత్మక మొత్తం వరకు, మాధవ కాల్కులస్ అనే గణిత రంగానికి జన్మనిచ్చారు.పాత పాఠ్యపుస్తకం, "గ్రీకు మేధావి ఆర్కిమెడిస్ పై దశాంశ విస్తరణలో అంకెలను లెక్కించిన మొదటి వ్యక్తి" అని పేర్కొంది.ఎన్‌సిఇఆర్‌టి డైరెక్టర్ దినేష్ ప్రసాద్ సక్లానీ తన ముందుమాటలో, "ఈ పాఠ్యపుస్తకం భారతదేశంలో వేల సంవత్సరాల గణిత చరిత్రను హైలైట్ చేస్తుంది" అని పేర్కొన్నారు. ఎన్‌సిఎఫ్ఎస్ఇ 2023 మరియు జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా, ప్రిన్స్టన్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ మంజుల్ భార్గవ సహా 26 మంది సభ్యుల బృందం ఈ పుస్తకాన్ని రూపొం దించింది. ఎనిమిది అధ్యాయాలు కలిగిన 'పార్ట్ 1', 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయబడుతుంది.అయితే, ఈ పుస్తకం వాదనలను కొందరు నిపుణులు వ్యతిరేకించారు.

ముంబై విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ ఎస్.జి. దని మాట్లాడుతూ, బౌధాయన పైథాగరస్ సిద్ధాంతం కోఆర్డినేట్ వ్యవస్థ గురించి లేదా పొడవుల గురించి కాదని, వైశాల్యం గురించి అని చెప్పారు. "ఇక్కడ చేసిన పోలిక చాలా అసంబద్ధమైనది" అని ఆయన అన్నారు.

-శివ నాడార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అంబర్ హబీబ్ బ్రహ్మగుప్తపై కొన్ని వాదనలను ఖండించారు. "బ్రహ్మగుప్తను రుణ సంఖ్యల సృష్టికర్తగా చూపడం తప్పు. ఆయన కంటే వెయ్యి సంవత్సరాల ముందే చైనీస్ గణిత శాస్త్రవేత్తలు రుణ సంఖ్యలను ఉపయోగించారు" అని ఆయన పేర్కొన్నారు. మాధవ పని ఆధునిక కాల్కులస్‌కు ముందడుగు అని, అయితే ఇది మొట్టమొదటిది కాదని, గ్రీకు గణిత శాస్త్రవేత్త ఆర్కిమెడిస్ 16 శతాబ్దాల ముందే ఈ రంగంలో కృషి చేశారని హబీబ్ చెప్పారు.

## పాత బస్సులకు కొత్త రంగులు...

**విజయవాడ -సూర్య వాస్తవం :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుస్థిర విద్యుత్ వాహన పాలసీ 4. కింద ఆర్టీసీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో డీజిల్ ఖర్చు తగ్గించి కాలుష్యాన్ని నివారించేందుకు విద్యుత్ బస్సుల్ని తీసుకొస్తోంది. కేంద్రం నుంచి 1050 బస్సులు కేటాయించగా.. మరో 1450 బస్సుల్ని తీసుకురావాలని నిర్ణయించింది. అంతేకాదు కాలం చెల్లిన పాత బస్సుల్ని రీమోడల్ చేసి విద్యుత్ బస్సులుగా మార్చేస్తోంది. పాత డీజిల్ బస్సును విద్యుత్ బస్సుగా మార్చేశారు. ఈ మేరకు ట్రయల్ రన్ నిర్వహించారు. ఆర్టీసీలో పాత బస్సులు కొన్ని లక్షల కిలోమీటర్లు తిరిగి ఉంటాయి.. ఈ కాలం చెల్లిన బస్సును ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ కింద రెట్రోఫిట్‌మెంట్ చేసి, విద్యుత్‌తో నడిచే ఏసీ బస్సుగా మార్చేశారు. పాత సూపర్ లగ్జరీ బస్సును కళ్యాణీ ట్రాన్స్ సంస్థ (భారత్ ఫోర్జ్) ప్రయోగాత్మకంగా విద్యుత్ ఏసీ బస్సు (ఇంద్ర సర్వీస్)గా మార్చేసింది. ఈ కొత్త ఎలక్ట్రిక్ బస్సును విజయవాడ ఆర్టీసీ హౌస్‌కు తీసుకురాగా అధికారులు పరిశీలించారు. ఈ బస్సును కొంతకాలం ట్రయల్ రన్ కోసం ఏదైనా రూట్‌లో నడపాలని నిర్ణయించారు. ఈ బస్సుకు ఎంతసేపు ఛార్జింగ్ చేస్తే ఎన్ని కిలోమీటర్లు మైలేజ్ వస్తుందో పరిశీలించనున్నారు. పాత బస్సుల్ని ఇదే తరహాలో రెట్రోఫిట్‌మెంట్ చేస్తే ఎంత ఖర్చవుతుంది?.. కొత్త విద్యుత్ ఏసీ బస్సులు తీసుకోవడం కంటే.. ఇలా పాత వాటిని మార్పు చేస్తే ఎంత ఖర్చువుతుంది? వంటి అంశాలను పరిశీలించనున్నారు. ఇప్పటికే చిత్తూరు ఆర్టీసీ డిపోలో డీజిల్ బస్సును సీఎన్జీ బస్సుగా మార్చేశారు.. ఇప్పటికే ఈ బస్సు ట్రయల్ రన్ కూడా పూర్తి చేశారు. ఇప్పుడు పాత బస్సుల్ని విద్యుత్ బస్సులుగా మార్చేస్తున్నారు.మరోవైపు ఏపీఎస్ఆర్టీసీకి ఎలాంటి డీజిల్ కొరత లేదని ఆర్టీసీ అధికారులు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 11 వేల బస్సులకు రోజుకు 7.5 లక్షల లీటర్ల డీజిల్ ఖర్చవుతుంది.. అయితే ప్రస్తుతం అన్ని బస్సు సర్వీసులు ఎలాంటి ఇబ్బంది లేకుండా నడుస్తున్నాయని చెప్పారు. ఆర్టీసీ బస్సులకు సంబంధించిన డీజిల్ విషయంలో ఆయిల్ కంపెనీ ప్రతినిధులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నామని అధికారులు తెలిపారు

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad )